సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 29 ఏప్రిల్ 2024 పేజీలు 11


# కూకట్‌పల్లిలో 'దేశాల్' హల్చల్

- పదేళ్ల తర్వాత తమ మార్కు చూయించుకుంటున్న దేశాల్, మొలుగు భీమ్ రావు
- వీరిద్దరి కాంబినేషన్ తో కూకట్ పల్లి కాంగ్రెస్‌కు పూర్వ వైభవం
- హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు
- ఎంపీ ఎన్నికల ప్రచారం షురూ చేసిన గొట్టిముక్కల దేశాల్
- మల్కాజ్ గిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపుకు ప్రచారం
- కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యం అంటున్న దేశాల్



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: కూకట్ పల్లి కాంగ్రెస్ లో తన మార్కు చూపించుకుంటున్నారు కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల జస్వంత్ రావు దేశాల్. దివంగత నేత పిజెఆర్ అణుంగు శిష్యుడైన దేశాల్ పదేళ్ళ క్రితం వరకు కాంగ్రెస్ నాయకునిగా వెలుగు వెలిగారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఆ తదుపరి టిఆర్ఎస్ లో చేరిన దేశాల్ నామమాత్రంగానే ఉన్నారు. రాష్ట్రంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో దేశాల్ తన అనుచర వర్గంతో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎన్నికల ప్రచారంలో హంగు ఆర్భాటం తన సత్తా చూపించాలన్న ఉద్దేశంతో ఆదివారం వేలాది మదితో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ నాయకులు బండి రమేష్, సత్యం శ్రీరంగం, కొలన్ హనుమంత్ రెడ్డి, మొలుగు భీమ్ రావు, గాలి బాలాజీ, శేరి సతీష్ రెడ్డి, మోయిజ్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము వినయ్ కుమార్, అరవింద్ రెడ్డి,సంజీవ రావు, మేకల మైఖేల్, గంధం రాజు, రాజేష్ గౌడ్, తూము సంతోష్ కుమార్, బషీర్, రాందాస్, జాన్, రామాంజన్‌రెడ్డి మహిళానా యకురాళ్ళు పుష్పారెడ్డి,జ్యోతి పాల్గొన్నారు. ప్రచారం సందర్భంగా కూకట్ పల్లి లోని సంగీత్ నగర్ నుండి ప్రారంభమైన భారీ ర్యాలీ కేరళ బస్తి, కూకట్ పల్లి కమాన్, తాండ్ర పాపారాయుడు విగ్రహం నుండి హనుమాన్ ఆల యం ఎదురుగా గల కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. దేశాల్ చాలా కలం తర్వాత కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో ఆయన అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన మోడీ

- దేవుడి పేరు చెప్పి ఓట్లడిగే దుస్థితిలో బిజెపి ఉంది
- ఎంపిగా సునితమ్మను గెలిపించండి
- ఎల్బీనగర్ అభివృద్ధికి బాటలు వేయండి
- వనస్థలిపురం కార్నర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన భారతీయ జనతా పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఇది గమనించిన నరేంద్ర మోడీ దేవుడి పేరు చెప్పి ఓట్లు అడిగే దుస్థితికి చేరుకున్నాడని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఒక్కరూపాయి కూడా ఇవ్వకుండా, పాలమూరు –

మిగతా 2లో

# కాంగ్రెస్ హామీల అమలులో విఫలం

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



సనత్ నగర్,మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో ఘోరంగా విఫలమైందని, ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని మాజీమంత్రి, సనత్ నగర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసం వద్ద సనత్ నగర్

మిగతా 2లో

# వైఎంసిఏలో ఫుట్ పాత్‌లపై చెలరేగిపోతున్న వ్యాపారులు

- కోట్ల ఖర్చుతో ఆధునీకరించిన చౌరస్తా నేడు ఆక్రమణలపాలు
- ఫుట్‌పాత్‌లను నిర్మిస్తున్నది ప్రజల కోసమా , వ్యాపారుల కోసమా ?
- ఆక్రమణలకు వ్యాపారులు, జిహెచ్ఎంసి అధికారులకు మధ్య నడుస్తున్న నెలవారి మాముల్లే కారణమా !



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి అధికారుల పర్యవేక్షణ లోపంతో పాదాచారులకు ఉపయోగపడాల్సిన ఫుట్పాత్తులు వ్యాపారుల కబంధహస్తాలలో చిక్కి ప్రజలకు ఉపయోగపడకుండా మిగిలిపోతున్నాయి. వైఎంసీఏ చౌరస్తాను జిహెచ్ఎంసి దాదాపు కోటి రూపాయలు ఖర్చుపెట్టి ఆధునికరించింది. ప్రస్తుతం ఈ ప్రాం తంపై అధికారుల పర్యవేక్షణ కొరవడంతో ఆధునీకరించిన ఫుట్పాతులను వ్యాపారులు యదేచ్ఛగా

మిగతా 2లో

# ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన మోడీ

**మొదటి పేజీ తరువాయి :** రంగారెడ్డి ఎత్తి పోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వకుండా, బయ్యారం ఉక్కు కార్మాగారాన్ని పట్టించుకోకుండా ప్రధాని మోఢీ తెలంగాణ ఎన్నికల ప్రచారానికి ఏ మొహం పెట్టుకొని వస్తాడని సిఎం ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బాగంగా ఆదివారం ఎల్బీనగర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రోడ్ షో కార్యక్రమం జరిగింది. అందులో భాగంగా వనస్థలిపురం సుష్మా చౌరస్తా నుంచి భారీ ర్యాలీతో రైతు బజార్ చేరుకున్న ముఖ్యమంత్రి అక్కడ భారీ ఎత్తున హాజరైన ప్రజలను ఉద్దేశించి ఆనాడు సమస్యల పట్ల ప్రశ్నించే గొంతుకగా పని చేశానని, నేడు ప్రజల అండదండలతో సమస్యలను పరిష్కరించే అవకాశం వచ్చిందన్నారు. మల్కాజ్‌గిరి ఎంపి అభ్యర్ధి అయిన సునీత మహేందర్‌రెడ్డికి 30 వేల మెజారిటీ అందించి గెలిపించాలని ఎల్బీనగర్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. మెట్రోను ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు విస్తరిస్తానని, మూసీని ప్రక్షాళన చేసి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఎల్బీనగర్ ప్రజల సమస్య అయిన జి.ఓ 118 పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. దేవుడు గుడిలో ఉండాలి, భక్తి గుండెల్లో ఉండాలి కానీ బిజెపి నాయకులు దేవుడి పేరు చెప్పి ఓట్లు అడుక్కునే దుస్తితికి చేరుకున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపి అభ్యర్ధి సునీత మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, టి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్, నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న, వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుట్ల నర్సింహ్మాయాదవ్, బిఎన్‌రెడ్డినగర్ అధ్యక్షుడు మకుటం సదాశివుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్ తదితరులు పాల్గొన్నారు.

**మైనార్టీ నాయకులు రషీద్ ఆధ్వర్యంలో జన సమీకరణ**

ముఖ్యమంత్రి రోడ్ షోను పురస్కరించుకొని సీనియర్ కాంగ్రెస నాయకులు రషీద్ ఆధ్వర్యంలో భారీ జన సమీకరణ జరిగింది. వనస్థలిపురం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లకు చెందిన మైనార్టీలో పాటు రషీద్ అబిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు కార్నర్ మీటింగ్‌కు భారీగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా రషీద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయంజరుగుతుందని, అభివృద్ధి సంక్షేమం దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

## వైఎంసిఏలో ఫుట్ పాత్‌లపై
# చెలరేగిపోతున్న వ్యాపారులు

**మొదటి పేజీ తరువాయి :**సొంతానికి వాడుకుంటున్నారు.ఫుట్ పాతులపై నడవాల్సిన ప్రజలు రోడ్లపై నడుస్తూ... నానా అవస్థలు పడుతున్నారు. పాదాచారులు ఇబ్బందులకు తాళలేక జిహెచ్‌ఎంసి, ట్రాఫిక్ అధికారులకు ఫిర్యాదు చేస్తే.. అధికారులు చర్యలు తీసుకునే లోపు, రాజకీయ నాయకులు, ఎమ్మెల్యే ,ఎంపీ, కార్పొరేటర్ల ఫోన్లతో యజమానులు హడలితిస్తున్నారు. రాంబా రోస్ టిఫిన్ సెంటర్ యజమాని ఫుట్పాత్తోపాటు... ప్రధాన రోడ్డును కూడా ఆక్రమించి ఎదేచ్ఛగా వ్యాపారం చేస్తున్నాడు. జిహెచ్‌ఎంసి టాస్క్ఫోర్స్ టీం ఫుట్బాతుని పాదాచార్యులకు వదిలేసి వ్యాపారం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తే, యజమాని వారిపై దౌర్జన్యపూరిత, మోసపూరిత విధానాలకు వడిగట్టి వారిని హడలెతించినట్లు తెలిసింది. ఫుట్ పాత్ ఆక్రమణ నేరమనీ, సామాను మొత్తం సీజ్ చేస్తామని అంటే.. మీకు దిక్కున చోట చెప్పుకోండి అని దౌర్జన్యానికి దిగినట్లు సమాచారం. షాపుతోపాటు, ఫుట్ పాత్ కూడా నాదేనని వారితో వాగ్వీదానికి దిగినట్లు తెలిసింది. ఇదే ప్రాంతంలో మరికొన్ని టిఫిన్ , ఫర్నిచర్, చికెన్, ఐస్ క్రీమ్, లస్సి సెంటర్లు ఫుట్పాతుల పైనే వ్యాపారాలు చేస్తూ ప్రధాన రోడ్డుపైనే వాహన పార్కింగ్లను చేయిస్తూ పాదాచారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. గతంలో ట్రాఫిక్ అధికారులు ఫుట్పాతులను కాపాడేందుకు రోప్ వే కార్యక్రమాన్ని తెచ్చి కొంతవరకు ఫుట్పాత్లను రక్షించిన.. ప్రస్తుత నూతన ప్రభుత్వంలో రోప్ వే కార్యక్రమానికి అధికారులు తిలోదకాలు ఇవ్వడంతో వ్యాపారులు యదేచ్ఛగా ఫుట్పాతులపైనే షాపులు ఓపెన్ చేస్తున్నారు. నారాయణగూడ మెట్రో స్టేషన్ , ఓఎంసీఏ చౌరస్తాను ఇటీవల ఆధునీకరించడంతో ఫుట్పాతుల వైశాల్యం పెరిగింది. దీంతో ఇటీవల పాత షాపులతోపాటు ... నూతన షాపులు ఫుట్పాతులపై యదేచ్ఛగా వెలుస్తున్న జిహెచ్‌ఎంసి, ట్రాఫిక్ అధికారులు కండ్లు మూసుకోవడంతో ఈ ప్రాంతమంతా ఇరుకుగా తయారై పాదాచారులను ఇబ్బంది పెడుతున్నాయి. ఫుట్పాత్ పై నడవాల్సిన పాదాచార్యులు రోడ్డుపై నడవడంతో వాహనాలు తలిగి పలువురు తీవ్ర ప్రమాదాలకు గురైనట్లు తెలిసింది. ఈ ప్రాంతంలో ఇంజనీరింగ్ ఇంటర్ డిగ్రీ కళాశాలలు ఎక్కువ. నిత్యం పాదాచారులతో రద్దీ తీవ్రంగా ఉంటుంది. కనుక ఇప్పటికైనా జిహెచ్‌ఎంసి, ట్రాఫిక్ అధికారులు మొద్దు నిద్ర వీడి... ఫుట్పాతులను పాదాచారులకు అందుబాటులో కి తేవాలని పలువురు విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ హామీల అమలులో విఫలం

**మొదటి పేజీ తరువాయి :** నియోజకవర్గ పరిధిలోని పార్టీ ముఖ్య నాయకులతో డివిజన్ ల వారిగా సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జిగా నియమితులైన సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డిని పార్టీ శ్రేణులకు తలసాని శ్రీనివాస్ యాదవ్ పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్ధి పద్మారావు గౌడ్ కు రోజురోజుకు ప్రజాదరణ పెరుగుతుందని తెలిపారు. ఎక్కడకు వెళ్ళినా ప్రచారంలో ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని పేర్కొన్నారు. పద్మారావు గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృాఎషి చేయాలని చెప్పారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి బస్తీ, ప్రతి కాలనీ లో పాదయాత్ర ద్వారా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు మీ మీ పరిధిలో ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ హయాంలో సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో కోట్లాది రూపాయల వ్యయంతో చేసిన అభివృాఎద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అడ్డగోలు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా ప్రజలను ఏ విధంగా మోసం చేసిందో కూడా వివరించాలని అన్నారు. ప్రజలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా ఎంతో ఆగ్రహంతో ఉన్నారని, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిన పార్టీకి ప్రజలు మద్దతు తెలుపుతున్నారని అన్నారు. పద్మారావు గౌడ్ గెలువు ఖాయమని ప్రజల నుండి లభిస్తున్న ఆదరణ చూస్తేనే అర్ధం అవుతుందని, భారీ మెజార్టీ లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ అద్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృాఎష్ణ, హన్మంతరావు, వెంకటేషన్ రాజు, శ్రీనివాస్ గౌడ్, నాయకులు శ్రీహరి, అశోక్ యాదవ్, కర్ణాకర్ రెడ్డి, ఏసూరి మహేష్, సురేష్ గౌడ్, నాగులు, శ్రీకాంత్ రెడ్డి, కిషోర్, గోపిలాల్ చౌహాన్, రమణ, ఖలీల్, ఉత్తమ్ కుమా ర్ రాజ్ పురోహిత్, శేఖర్, గులాబ్ సింగ్, లక్ష్మీపతి, ప్రేమ్ కుమార్, ఆరీఫ్, శేఖర్, కూతురు నర్సింహ, కరీం లాలా, పాజిల్, అబ్బాస్, పహీం తదితరులు పాల్గొన్నారు.

## జేపీ నడ్డా రోడ్డు షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : చంద్రశేఖర్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ భవ్యసానందు అపార్ట్మెంట్ నుంచి హనుమాన్ టెంపుల్ వరకి బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా రోడ్డు షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ మంత్రి చంద్రశేఖర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం జేపీ నడ్డా రోడ్డు షో కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ రామచందర్రావు, ఇతర బిజెపి నాయకులు పాల్గొని పలు పలు సూచనలు సలహాలు చేయడం జరిగింది. ఈ రోడ్డు షో భారతీయ జనతా పార్టీ శ్రేణులు అంత కలిసి విజయవంతం చేయాలని కోరారు. ఎంపీ అభ్యర్థి గెలువు కొరకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా కష్టపడి పనిచేయాలన్నారు.



## మంచి పాలకులను ఎంచుకునే హక్కు ప్రజల చేతుల్లోనే ఉంది : కొలోన్ శ్రీనివాసరెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మంచి పాలకులను ఎంచుకునే హక్కు ప్రజల చేతుల్లోనే ఉంటుందని, కేవలం ఓటు అనే వజ్రాయుధంతోనే అది సాధ్యమవుతుందని అలాంటి మంచి పాలను అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డిని బలపరుస్తూ, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకొని అత్యధిక మెజార్టీ గెలిపించి పార్లమెంటుకు పంపించాలని సీనియర్ నాయకులు కొలోన్ శ్రీనివాసరెడ్డి కోరారు. ఆదివారం మల్కాజిగిరి ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజాంపేటలో 13 వ డివిజన్ నుంచి ఇంచార్జ్ హన్మంతరెడ్డి సూచనలతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలోన్ శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో మమేకమై ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకోవాలని సూచించారు. అభివృాఎద్ధి చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బలపరుస్తూ అభ్యర్థి మహిళ అయినటువంటి పట్నం సునీతామహేంద్రరెడ్డిని గెలిపించి మహిళలను పార్లమెంట్ కు పంపాలనికోరారు.

# బిఆర్ఎస్‌కు భారీ షాక్

### బిజెపిలో చేరనున్న బిఆర్ఎస్ నేత రచ్చ చక్రధర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్ భారతీయ జనతా పార్టీలో చేరనున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ లో జరిగే బిజెపి ఎన్నికల బహిరంగ సభలో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో జిహెచ్‌ఎంసి కార్పొరేటర్ రావుల శేషగిరి రావుతో కలిసి బీజేపీ పార్టీలో చేరనున్నారు. రచ్చ చక్రధర్ తెలంగాణ ఉద్యమకారునిగా భారత రాష్ట్ర సమితికి ఎన్నో సేవలు అందించారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తనకు రావలసిన కార్పొరేటర్ పదవిని సైతం ఇతర నాయకునికి ఇచ్చినప్పటికీ ముందుండి గెలిపించారు. ఇటీవల భారత రాష్ట్ర సమితి అధికారం కోల్పోవడం ఆ పార్టీ భవిష్యత్తు ప్రశ్నార్థకం కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా పలువురు నేతలు ఇతర పార్టీలలో చేరుతున్నారు. అదే కోవలో రచ్చ చక్రధర్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజా ఆకర్షణ పరిపాలనకు ఆకర్షితులై బిజెపిలో చేరాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా ఏప్రిల్ 29 సాయంత్రం నాలుగు గంటలకు నిజాంపేట్ కార్పొరేషన్ హనుమాన్ దేవాలయం వద్ద జరిగే బహిరంగ సభలో భారతీయ జనతా పార్టీలో చేరనున్నారు.

## కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌ను సత్కరించిన మజ్లీస్‌పార్టీ నేత మీర్జా అక్బర్ అలీ బేగ్




అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ ఆదివారం హైదరాబాద్ పార్లమెంట్ మజ్లీస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీకి మద్ధతుగా నిర్వహించిన ఏన్నికల ప్రచారంలో భాగంగా గ్రామర్ కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ ప్రత్యేకంగా స్థానికంగానున్న మజ్లీస్ పార్టీ నేత మీర్జా అక్బర్ అలీ బేగ్ ఇంటికి వచ్చారు. ఈ సందర్భంగా మీర్జా అక్బర్ అలీ బేగ్ ప్రత్యేకంగా కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌ను,పలువురు కార్పొరేటర్లను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.

# అగ్రశ్రేణి పీఆర్ ఏజెన్సీలలో '3మార్క్ సర్వీసెస్ ఇండియా' ఒకటి

## - బ్రాండ్ విలువ, ఇమేజ్ క్రియేట్ చేయడంతో పాటు సమర్థవంతమైన నిర్వహణే లక్ష్యం

## - 3మార్క్ సర్వీసెస్ వ్యవస్థాపకుడు సమీర్ షేక్




హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: అగ్రశ్రేణి పీఆర్ ఏజెన్సీలలో '3మార్క్ సర్వీసెస్ ఇండియా' ఒకటని సంస్థ వ్యవస్థాపకుడు సమీర్ షేక్ తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల్లో ప్రముఖ పబ్లిక్ రిలేషన్ సంస్థ అని, భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ పీఆర్ సంస్థలలో ఒకటన్నారు. బెస్ట్ కన్సల్టింగ్ అవార్డు గెలుచుకున్న ఏజెన్సీ ఇదన్నారు. మార్కెట్ అత్యంత పోటీతత్వంతో కూడి ఉందన్నారు. దేశంలో పీఆర్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తుందన్నారు. 3మార్క్ సర్వీసెస్ ఒక మార్గదర్శక సంస్థ అన్నారు. ఇది కార్పొరేట్ కీర్తిని, సమర్థవంతమైన ప్రజా సంబంధాలను సమన్వయం చేస్తుందన్నారు. క్రీడలు, షోబిజ్, రాజకీయాలు, కార్పొరేట్, రిటైల్ రంగం తదితర ఎన్నో నిర్వహిస్తున్నామన్నారు. ఇది 2014లో స్థాపించబడిందన్నారు. అగ్రశ్రేణి పబ్లిక్ రిలేషన్ సేవలను అందించడం ద్వారా క్లయింట్ల డిమాండ్లను నెరవేర్చడం కంపెనీ లక్ష్యమన్నారు. వ్యాపార ప్రపంచంలో బలమైన ఇమేజ్ని నిర్మించడంలో సహాయపడటానికి క్లయింట్లకు ప్రయోజనకరమైన పరిష్కారాలు అందించడానికి వినూత్న వ్యూహాలు, ఆలోచనలకు ప్రసిద్ధి చెందిందన్నారు. 'మీ చిరునవ్వే మీ లోగో, మీ వ్యక్తిత్వమే మీ వ్యాపార భూమిక, మీతో ఒక అనుభవం తర్వాత మీరు ఇతరులకు ఎలా అనుభూతి చెందుతారో అదే మీ ట్రేడ్మార్క్ అవుతుంది' అని తెలిపారు. పబ్లిక్ రిలేషన్స్ సేవలు ఎఫెక్టివ్ అండ్ ఎఫిషియెంట్ పీఆర్ ఆలోచనపై ఆధారపడి ఉన్నాయన్నారు క్లయింట్కు కావాల్సిన సందేశాన్ని విస్తృతంగా ప్రజలకు తెలియజేయడానికి సాధ్యమయ్యే అన్ని రకాల కమ్యూనికేషన్లను ఉపయోగించడం అన్నారు. మీ వ్యాపారం గురించి ప్రజలు ఆలోచించడం, మాట్లాడటం, కావాల్సిన దృశ్యత్వాన్ని కలిగి ఉండేందుకు వీలు కల్పిస్తుందని తెలిపారు. మా సేవలు కారణంగా 2018లో ఉత్తమ ఈవెంట్ మేనేజ్మెంట్ సేవ కోసం హ్యూమానిటీ ఫస్ట్ ఫౌండేషన్ నుంచి అవార్డు అందుకున్నామన్నారు. పబ్లిక్ రిలేషన్స్ అంత తేలికైన పని కాదన్నారు. క్లయింట్లతో మాట్లాడటం, ఎడిటర్లతో సన్నిహితంగా ఉండటం, ఇన్ఫ్లుయెన్సర్లతో సంబంధాలను ఏర్పరుచుకోవడం, స్టోరీ ప్లేస్మెంట్లను సమన్వయం చేయడం, వ్యూహాలను నిర్వహించడం వంటివి అధికంగా ఉంటాయన్నారు. 3మార్క్ సర్వీసెస్ ఈ పనులన్నిటిని అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తుందని తెలిపారు. కంపెనీ ఉద్యోగుల సంతృప్తి కోసం కృషి చేస్తుంద న్నారు. 3మార్క్ సర్వీసెస్ ఫ్రెషర్లకు క్లయింట్లతో సన్నిహితంగా పని చేయడానికి అవకాశాలను అందిస్తుందన్నారు. టాక్సీ ఫర్ ష్యూర్, యాహూ ఇండియా, ఇ-ట్రియో, విరించి హాస్పిటల్, శ్రీకారా హాస్పిటల్, మ్యాక్స్క్యూర్, టెలినార్, స్టెన్సిల్ తదితర కంపెనీలను కలిగి ఉన్న సేవల నాణ్యత, సామర్థ్యం 3మార్క్ సేవలను సృష్టించడానికి మాత్రమే కాకుండా నిరంతరం విస్తరిస్తున్న ఖాతాదారులను నిర్వహించడానికి సహాయపడిందని తెలిపారు. గ్లామెగో, ది లేబుల్ బజార్, బిల్డింగ్ బ్లాక్ గ్రూప్స్, బీటోసీటీ బంగారు తల్లి ఛారిటబుల్ ట్రస్ట్ కొన్నింటిని పేర్కొనవచ్చన్నారు. ఇది సవాళ్లతో కూడుకున్న మార్గమన్నారు. 3మార్క్ సర్వీసెస్ వినోద పరిశ్రమలో పనిని ప్రారంభించిందన్నారు. ప్రఖ్యాత సెలబ్రిటీలతో పని చేసి, బలమైన ఉనికిని సృష్టించనున్నామన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా భవిష్యత్తులో అభివృద్ధి చెందడానికి కంపెనీ ప్రత్యేకమైన వ్యూహాలు, వినూత్న వ్యాపార ప్రణాళికలను రూపొందించిందని తెలిపారు. మార్కెట్లో ఒక ప్రత్యేకమైన సంస్థగా ఉండాలనే భావనతో 'లీడ్ విత్ పీపుల్ అండ్ బిజినెస్ విల్ ఫ్లో' అని తత్వశాస్త్రంలో స్పష్టంగా చెప్పబడిందన్నారు. రేపటి వ్యాపార బలోపేతానికి ఈరోజే ప్రయోగం చేయాలన్నారు.

# నాణ్యత, నమ్మకంతో మంచి వ్యాపారం

## వైదేహినగర్ ఎస్.పి రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో మధు యాష్కి గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃనాణ్యత, నమ్మకంతో మంచి వ్యాపారం సాగుతోందని, అందుకనుగుణంగా ఎస్.పి రెస్టారెంట్ నిర్వాహకులు ముందుకు సాగాలని టి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ తెలిపారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ వైదేహినగర్ శివసిందు చౌరస్తాలో నూతనగా ఏర్పాటు చేసిన ఎస్.పి. రెస్టారెంట్‌ను మధు యాష్కి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుచి, శుభ్రత పాటిస్తు వినియోగదారులకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని సూచించారు. వనస్థలిపురం,బిఎన్‌రెడ్డినగర్ ప్రాంతాల వాసులకు స్వచ్ఛమైన, రుచికరమైన బిర్యానిని అందించాలనే లక్ష్యంతో ఎస్.పి రెస్టారెంట్‌ను ప్రారంభించినట్లు నిర్వాహకులు గణేష్, పాటి వరప్రసాద్, విద్యాసాగర్, ప్రశాంత్, శివ రాజేందర్ రెడ్డిలు తెలిపారు. స్వచ్ఛమైన నెయ్యితో సొంత తయారీ మసాలాలతో రుచికరమైన బిర్యానిని అందించడమే ఎస్.పి రెస్టారెంట్ ప్రత్యేకత అని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మకుటం సదాశివుడు, కుట్ల నర్సింహ్మా యాదవ్, సీనియర్ నాయకులు ముద్దగౌని సుమన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్విని ఆంజనేయులుకు తెలుగు ఫ్రైడ్ అవార్డ్ 2024 ఉగాది పురస్కారం

## - అశ్విని ఆంజనేయులు సేవా కార్యక్రమాలు హర్షణీయం - టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃసామాజిక సేవకులు కర్పూరి ఠాకూర్ సామాజిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు అశ్విని ఆంజనేయులు సేవలు అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా కొనియాడారు. గ్లోబల్ ఫ్యూచర్ గ్లోబల్ సేవా ఫౌండేషన్, మోర్ద్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సినిమా తెలుగు ఫ్రైడ్ అవార్డ్స్ 2024 ఉగాది పురస్కార వేడుకలు బొగ్గులకుంట తెలంగాణ సరస్వతి పరిషత్ కళా మందిరంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో సమాజంలో వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న ప్రముఖులను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, సినీ నటుడు, నిర్మాత మస్తాన్ అలీఖాన్ చేతుల మీదుగా సినిమా తెలుగు ఫ్రైడ్ అవార్డ్ ఉగాది పురస్కారం 2024 వనస్థలిపురంనకు చెందిన అశ్విని ఆంజనేయులు అందుకున్నాడు. అనంతరం అశ్విని ఆంజనేయులు మాట్లాడుతూ ఈ అవార్డ్ తనపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. సామాజిక సేవల్లో భాగంగా అనాథల సేవల్లో నిరుపేద విద్యార్థులకు, వృద్ధులకు ఉచిత హేర్ కటింగ్, అన్నదానం, పండ్లు పంపిణీ చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డును ఎంపిక చేశామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోల్డన్ ఫ్యూచర్ గ్లోబల్ సేవా ఫౌండర్ డాక్టర్ వంశీకృష్ణ, మోర్ద్ సంస్థ ఫౌండర్ డాక్టర్ ఏ. శ్రీనివాస్, సినీ నిర్మాత మస్తాన్ అలీఖాన్, సినీ నిర్మాత విజయ్‌కుమార్, తెలంగాణ కల్చరల్ కమిటి కో చైర్మన్ భాస్కర్‌గుప్తా, సినీనటుడు దొరస్వామి, నటుడు నరేంద్ర, శ్రీధర్‌నాని తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలోకి భారీగా చేరికలు

## రాజేంద్రనగర్ సీనియర్ భారాస నాయకుల చేరికతో మరింత బలోపేతం



హైదరాబాద్, 28 ఏప్రిల్ 2024: రాజేందర్నగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ నుండి సీనియర్ భారాస నాయకులు ప్రమోద్ రెడ్డి, శ్రీరాములు యాదవ్, జయశంకర్ యాదవ్, సర్పంచ్ కెతావత్ తుల్చ నాయక్, ఉప సర్పంచ్ పండాల అంజనేయులు గౌడ్, వార్డ్ మెంబర్స్ లత అంజనేయులు గౌడ్, అంజనేయులు గౌడ్, రాంచందర్ కట్ట, శంకర్ నాయక్ నేనావత్, దెవేందర్ నాయక్ నేనావత్, మెఘమ్మ అంగనే, సొన మెఘవత్ తో పాటు శంషాబాద్ మండలం మదనపల్లి గ్రామం నుండి సుమారు 200 మంది కార్యకర్తలు చేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిసమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. గత పదేళ్ల నరేంద్ర మోడీ పాలనలో దేశం ఎంతో ముందుకు పోయిందని ఆ అభివృద్ధిని, ఆ సంక్షేమాన్ని చూసి రాజేందర్నగర్ సీనియర్ భారాస నాయకుల చేరారని, ఈ చేరికతో చేవెళ్లలో గేలువు తధ్యమని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు.

# ప్రజా నాయకుడు దానం నాగేందర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరవున పోటీ చేస్తున్న దానం నాగేందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని హిమాయత్ నగర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆదివారం హైదర్గూడా లో ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పార్టీ అని.. 6 గ్యారంటీలను అమలుపరిచి అండగా నిలిచిందని తెలిపారు. ఎమ్మెల్యేగా దానం నాగేందర్ ప్రజలందరికీ పనిచేసే నాయకుడిగా తెలుసునని అన్నారు. కష్టపడే నాయకుడికి అండగా నిలిస్తే డివిజన్లో మరింత ప్రగతి జరిగేందుకు అవకాశం ఉందని తెలిపారు. రాజ్యాంగాన్ని మారుస్తామన్న బిజెపిని కాకుండా .... పథకాలతో సామాన్యులకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి గడపగడపకు తిరుగుతూ అపార్ట్మెంట్లలో పాంప్లెట్లను పంచుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేస్తూ ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే డబల్ ఇంజన్ సర్కారుతో రాష్ట్రం ప్రగతి పదంలో పరిగెత్తుతుందని తెలిపారు. అమ్మ సోనియా గాంధీ అందతోనే తెలంగాణ రాష్ట్రం సాధించిన విషయం ప్రజలందరూ గుర్తుంచుకోనీ చెయ్యి గుర్తుకు ఓటేసి దానం నాగేందర్ ను గెలిపించాలని కోరారు.

# గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా మాంజలి హనుమంతు



గచ్చిబౌలి, మేజర్ న్యూస్.. గురు వారం రోజున శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ గా మాంజలి హనుమంతు ను నియమించటం జరిగింది. శేరిలింగంపల్లి ఇంచార్జి శ్రీ జగదీశ్వర్ గౌడ్ చేవెళ్ల పార్లమెంటరీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి , పల్లవు సురేందర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమక్షంలో మాంజలి హనుమంతు మాట్లడుతూ కార్యకర్తలతో కలసి కాంగ్రెస్ పార్టీ ని ఎంపీ అభ్యర్థి ని గెలిపించుకుంటామని దానికి డివిజన్ కార్యకర్తల కృషి అవసరం అని వారితో కలిసి పని చేసి పార్టీకి మరింత వన్నె తెస్తామని ఈ సంధర్బంగా అయన తెలిపారు.

# మెరుగైన వైద్య సేవలకు కేరాఫ్ అడ్రస్ రాందేవ్ హాస్పిటల్

- చిన్నపిల్లలకు ఉచిత వైద్య శిబిరం
- జబ్బులు దరిచేయకుండా పిల్లలకు తల్లిదండ్రులకు అవగాహన
- తీసుకోవాల్సిన జాగ్రత్తలు చికిత్సలపై అవగాహన
- వైద్య శిబిరంలో 600 మంది పిల్లలు హాజరయ్యారు: డాక్టర్ యోబు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు





కూకట్ పల్లి, మేజర్ న్యూస్: నిరుపేదలకు సేవలందిస్తూ సమాజ అభివృాఎద్ధిలో భాగమౌతూ, సమాజానికి సేవలు అందించడంలో రాందేవ్ రావు ఆస్పత్రి నిరంతరం కృాఎషి చేస్తుందని రాందేవ్ ఆసుపత్రి సీఈవో డాక్టర్ యోబు అన్నారు. ఆదివారం కూకట్ పల్లిలో గల రాందేవ్ రావు హాస్పిటల్ లో చిన్న పిల్లలకు సంబంధించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ యోబు మాట్లాడుతూ సమాజానికి సేవా తత్పరతతో ఏర్పాటైన రాందేవ్ రావు హాస్పిటల్ నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తూ వారి అభిమానాన్ని చురగొంటుందని అన్నారు. జబ్బులు దరి చేరకుండా కాలానికి అనుగుణంగా వాతావరణ మార్పులతో జాగ్రత్త ఉండాల్సిన అవసరం ఉందని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. చిన్నపిల్లలకి వచ్చే వ్యాధుల గురించి, కాలానికి అనుగుణంగా వచ్చే వాతావరణంలో మార్పుల గురించి అవగాహన కల్పించారు. రోగాలపై అవగాహన కల్పించడంతోపాటు సమస్యలు ఉన్న పిల్లలకి వైద్య శిబిరంలో చికిత్సలు చేశారు. హెచ్పివి వ్యాక్సిన్ గురించి 9 నుండి 15 సంవత్సరాలు లోపు పిల్లలందరికీ. పిల్లల రోగాలపై తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో రాందేవ్ రావు హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కే కమలాకర్, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పి భవాని దివ్య, డాక్టర్ విజయనంద్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 600 మంది పిల్లలు పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో డాక్టర్ జుబేరి అహ్మద్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ కే కృాఎష్ణ, డాక్టర్ పింకీ, డాక్టర్ సాగరిక, డాక్టర్ భాను ప్రకాష్, రూస్మాట్ మేనేజర్ ఎం కల్పన, జి రణదీప్ హెచ్ఆర్సి ఐ నిపుణులు పాల్గొన్నారు.

## పట్నం సునీత మహేందర్‌రెడ్డిని గెలిపిస్తే మరింత అభివృద్ధి : డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్

జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ లోకసభ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రె డ్డిని గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జవహర్‌నగర్ కార్పోరేషన్‌లోని 8వడివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈసందర్భంగా డిప్యూటి మేయర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. పేదప్రజల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ ప్రజలు ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారన్నారు. లోకసభ కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని, దేశం మరింత అభివృద్ధి జరుగుతుందని తెలిపానారు. అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం అన్నారు. జవహర్‌నగర్ ఆదర్శ కార్పోరేషన్‌గా తయారుకావాలంటే చెయి గుర్తుకు ఓటు వేసి పట్నం సునీత మహేందర్‌రెడ్డిని భారీ మేజార్టితో గెలిపించాలన్నారు.



ఈకార్యక్రమంలో నాయకురాళ్లు మౌనికరెడ్డి, రావుల పల్లి వసంత, ధనమ్మ, భారతి, రజిత, మహిళలు , కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలు పక్కా అమలు

### మోడీ గ్యారెంటీ అంటే మరొకసారి ప్రజలను మోసం చేయడం గ్యారంటీ.. బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :దేశ ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం సాధించడం ఖాయమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. ఆదివారం మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ లోని ఇందిరా నగర్, ఎన్టీఆర్ నగర్ లలో డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్ ఆధ్వర్యంలో డోర్ టూ డోర్ పాదయాత్ర నిర్వహించారు. ఫతేనగర్ డివిజన్ భరత్ నగర్ లోని డా. సర్వేపల్లి రాధా కృాఎష్ణన్ పార్క్ లో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం భరత్ నగర్ లోని వెజిటల్ మార్కెట్ లో డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్ ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. బాలాజీ నగర్ డివిజన్ లోని రెయిన్ బో విస్టా అసోసియేషన్ లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొని అనంతరం కూకట్ పల్లి డివిజన్ లో గొట్టిముక్కల దేశాల్, బీమ్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ , నియోజకవర్గ కో ఆర్డినేటర్ కోటింరెడ్డి వినయ్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్బంగా బండి రమేష్ మాట్లాడుతూ పట్నం సునీతమ్మను భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే నియోజకవర్గానికి అభివృాఎద్ధి సంక్షేమ కార్యక్రమాలను అత్యధికంగా నిధులను తీసుకుని వస్తారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గాన్ని తిరిగి గెలిపించి అధిష్టానం వద్ద రేవంత్ రెడ్డి ప్రతిష్టను మరింత పెరిగేలా ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్బంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించడం ద్వారా పార్లమెంట్ నియోజకవర్గ అభివృాఎద్ధి సులభతరం అవుతుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ పట్నం సునీతమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కుమార్తె మనీషా రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, డివిజన్ అధ్యక్షులు సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్వేషాలు రెచ్చగొట్టే పార్టీలకు బుద్ధి చెప్తాం

-మాదిగ ఉప కులాల ఫ్రంట్.

కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ అభ్యర్థి దాన నాగేందర్ కే తమ సంపూర్ణ మద్దతు.



సోమాజిగూడ/మేజర్ న్యూస్:వర్గీకరణ పేరుతో దళితుల మధ్య, మత విద్వేషాలతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న పార్టీలకు తగిన విధంగా బుద్ధి చెబుతామని మాదిగ ఉపకులాల ఫండ్ స్పష్టం చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫ్రంట్ నాయకులు ఇటుక రాజు మాదిగ, జన్ను కనకరాజు మాదిగ చింతల రాజలింగం లు మాట్లాడారు. పాలనను గాలికి వదిలేసిన బిజెపి పార్టీ మత విద్వేషాలతో ప్రజల సమస్యలపై చర్చ జరగకుండా చూస్తుందని విమర్శించారు. ఆకలి సూచిలో దేశం 111 వ స్థానంలో ఉందని అన్నారు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం దేశాన్ని పట్టిపీడిస్తున్నా పట్టించుకునే బిజెపి పార్టీ వర్గీకరణ పేరుతో దళిత సమాజాన్ని పూర్తిగా విభజించాలని చూస్తుందని అన్నారు. వర్గీకరణ అంశం దేశ అత్యున్నత న్యాయస్థానంలో ఉండగా తాము చేస్తామని పదేళ్ళుగా మోసం చేస్తూ వస్తున్నారని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా దళితులపై దాడులు చేస్తూ, దళిత యువకులను హత్య చేస్తున్న పార్టీ తామే అన్ని వర్గాలకు న్యాయం చేస్తామంటే నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు. ఈ నేపథ్యంలోనే దేశంలో జరుగు తున్న వివక్ష, అనాగరిక చర్యలు, పెరుగుతున్న ఆకలి చావులు, నిరుద్యోగం తదితర అంశాలపై ప్రజల్లో విస్తృాఎత చైతన్యం కలిగించి రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృాఎషి చేస్తామని తెలిపారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నుంచి బిజెపి అభ్యర్థిగా బరిలో ఉన్న కిషన్ రెడ్డి కి డిపాజిట్ కూడా రాకుండా అడ్డుకుంటామని అన్నారు. చింతల రాజలింగం బుడగ జంగం, తెలంగాణ ఎస్సీ 57 ఉప కులాల ఐక్య వేదిక అధ్యక్షుడు , ఎమ్మార్పీఎస్ నాయకుడు శివ మాదిగ తదితరులు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

## గల్లి గల్లిలో హోరెత్తిన గులాబీ ప్రచారం



కాప్రా, మేజర్ న్యూస్. మల్కాజిగిరి పార్లమెంటు భారత రాష్ట్ర సమితి పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం డా.ఏ.ఎస్ రావు నగర్ డివిజన్ లోని జై జవాన్ కాలనీలో పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు, కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి ,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ,డివిజన్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, రహీం, శిరీష, మనేమ్మ, పద్మ, శ్రావణ్, రాములు, యాదగిరి, రమా తులసి, మురళి పంతులు, శోబా రాణి, గోలి శ్రీను, చిన్నారావు, కుమార స్వామి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మీర్పేట్ హెచ్ బీ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీలో ఆదివారం కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పార్టీ శ్రేణులతో కలిసి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలువు మద్దతుకై ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, జన్మభూమి కాలనీ, శివమ్మ కాలనీ పలు కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. కాసాని ని అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇద్దాం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని, ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కానుకగా ఇస్తామన్నారు. పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని, కేసీఆర్ ని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలను ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయలేదని ప్రజలకు వివరిస్తూ, మోసం చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని, ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ, కాపాడుకుంటూ వచ్చిన పార్టీ మన బీఆర్ఎస్ పార్టీ అని తెలియచేశారు.

బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల బ్రతుకులపై గుది బండగా మారిందని, మత రాజకీయాలు చేసి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పా ఈ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు అని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్రంలోని పేదలకు అందిన ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ హిందువుల ప్రతినిధి కాదా..? కొండా

హైదరాబాద్, మేజర్ న్యూస్ : రాహుల్ గాంధీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి.. బీజేపీ శ్రేణులతో కలిసి భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీని టార్గెట్ చేశారు. యూపీలో బీజేపీ నేత, కేంద్రమంత్రి స్మృతీ ఇరానీకి భయపడే రాహల్ గాంధీ వాయనాడ్ కు పారిపోయారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. ముస్లిం, మైనార్టీల ఓట్లు అధికంగా ఉన్నాయన్న కారణంగానే రాహుల్ గాంధీ అక్కడి నుంచి పోటీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి కూడా తన వెంట నాలుగు లక్షల ముస్లిం ఓట్లు ఉన్నాయని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీలను ఓటు బ్యాంకుగానే చూసింది తప్ప వారి అభ్యున్నతికి ఎలాంటి కృాషి చేయలేదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ పాలనలో నరేంద్రమోదీ సర్కారు మాత్రమే ముస్లిం, మైనార్టీల అభ్యున్నతికి పాటుపడిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలోనూ బీజేపీదే హవా..



తెలంగాణ రాష్ట్రంలోనూ భారతీయ జనతా పార్టీ ఈ సార్వత్రిక ఎన్నికల్లో సత్తా చాటుతుందన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. 12 పార్లమెంట్ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు స్పష్టమైన ఆధిక్యతను సాధించబోతున్నారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరి హామీలతో అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిందని.. కానీ సార్వత్రిక ఎన్నికల్లో రేవంత్ రెడ్డి పప్పులు ఉడకవని ఆయన స్పష్టం చేశారు. ఇక రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అత్తాపూర్, బుద్వేల్, రాజేంద్రనగర్, శివరాంపల్లి, రాఘవేంద్రనగర్, ఆరాంఘర్, మైలార్ దేవ్ పల్లి ప్రాంతాల్లో నిర్వహించిన బీజేపీ ఎన్నికల ప్రచారంలో రాజేంద్రనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ మల్లారెడ్డి పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి : పట్నం మహేందర్ రెడ్డి





కూకట్ పల్లి మేజర్ న్యూస్, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలని ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. యువజన కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇన్చార్జ్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ డివిజన్ మూసాపేట్ పరిధిలో ప్రగతి నగర్ రోడ్ నెంబర్ 07 లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ,మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ , కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్ కోటంరెడ్డి వినయ్ రెడ్డిలు హాజరై ప్రారంభించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి అత్యధిక భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు సతీష్ రెడ్డి, కర్క పెంటయ్య, సురేష్ యాదవ్, ప్రకాష్ ముదిరాజ్, బషీర్, శేఖర్ గౌడ్, కృాఎష్ణ రాజ్ పుత్, మోయిజ్, తూము వినయ్ ,తూము మనోజ్, తూము వేణు, కూకట్ పల్లి నియోజకవర్గం యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌లో బీఆర్ఎస్‌కు తిరుగులేదు

## - ఇతర పార్టీలకు స్థానం లేదు :ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఆదివారం చంపాపేట్ డివిజన్ పరిధిలోని చంపాపేట్ మానస గార్డెన్ నుండి హరిజన బస్తి,కటికొనికుంట,కుమ్మరి బస్తి,మంకలమ్మతోట బస్తీల నందు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి చే కలిసి ఇంటి,ఇంటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు బస్తీవాసులు అడుగడుగునా వులవర్షం కురిపించి,మంగళహారతులతో స్వాగతం పలికారు. తప్పకుండా కారు గుర్తుకు ఓటు వేస్తామని తెలిపారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మీ అందరి సమిష్టి కృాషి వల్లే ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి ఇంతటి అఖండ విజయం సాధ్యమైంది అని తెలిపారు. ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి తిరుగులేదు,ఇతర పార్టీలకు స్థానం లేదని రుజువు చేశారు. గత ఎల్.బి.నగర్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల సమయంలో మీరు నన్ను ఎలా గెలిపించారో ఇప్పుడు కూడా మల్కాజిగిరి పార్లమెంటు భారస పార్టీ అభ్యర్థి అయిన రాగిడి లక్ష్మారెడ్డి ని కూడా అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి యొక్క సమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారు. నియోజకవర్గ అబివృాఎద్దే మా లక్ష్యం అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో డివిజన్ భారస పార్టీ సీనియర్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,ఉద్యమకారులు,మాజీ డివిజన్ అధ్యక్షులు,మాజీ మార్కెట్ కమిటీ,దేవస్థానము,వార్డు ఏరియా కమిటీ సభ్యులు,అనుబంధ కమిటీ అధ్యక్షులు,మహిళామణులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కొంపల్లి మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి చెందింది : చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్



కొంపల్లి మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వేలాది కోట్లతో అనేక అభివృాఎద్ధి కార్యక్రమాలను చేపట్టారని, ఎప్పటికప్పుడు వెంటనే నిధులు మంజూరు చేసి రోడ్లు, డ్రైనేజీ, పార్కులను అభివృాఎద్ధి చేశామని, ఆ అభివృాఎద్ధిని కాంక్షిస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థిని మల్కాజిగిరి ఎంపీగా గెలిపించాలని చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ కోరారు. ఆదివారం మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఆదేశాల మేరకు కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అశ్విని కాలనీ, నూజివీడు కాలనీలలో మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఇతర సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంపల్లి మున్సిపాలిటీ అభివృాఎద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శరవేగంగా అభివృాఎద్ధి చెందిందని అన్నారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా రోడ్లు, డ్రైనేజీలను ఎంతో అభివృాఎద్ధి చేసుకున్నామన్నారు. అభివృాఎద్ధిని ఇలాగే కొనసాగించేందుకు మే 13న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మణ్ గౌడ్, రవీందర్ రెడ్డి, విజయ్, సత్యనారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుందిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపాలిటీలోని 22వ వార్డులో స్థానిక నాయకులు మేడ కల్యాణి శ్రీనివాస్ రావు అధ్వర్యంలో ఆదివారం అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజాపాలన గురించి వివరిస్తూ, రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డికి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అనంతరం 22వ వార్డులోని అసోసియేషన్ సభ్యులందరూ కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ రాజశేఖర్ రెడ్డి కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పాటుపడతాం : మాల సంఘాల జేఏసి




సోమాజిగూడ/ మేజర్ న్యూస్:ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని పరిరక్షించు కునేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం సైనికుల్లా పాటు పడతామని మాల సంఘాల జేఏసీ ప్రకటించింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ చైర్మన్ రామచందర్ మాట్లాడారు. గత పదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి పార్టీ దేశాన్ని అభివృఎద్ధి చేయకపోగా ప్రజల మధ్య విద్వేషాలు సృఎష్టిస్తుందని మండిపడ్డారు. దేశంలో పెరుగుతున్న ధరలు నిరుద్యోగ సమస్య, 2014 ముందు బిజెపి పార్టీ ఇచ్చిన హామీలపై ప్రజలు ప్రశ్నించకుండా మత విద్వేషాలు నింపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో దళిత బహుజన పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వివాహం అనంతరం గుర్రంపై ఊరేగింపుగా వెళుతున్న దళిత యువకుల్ని సమయంలో అతి దారుణంగా హత్య చేసిన ఘటనలు యావత్ దళిత సమాజం మర్చిపోదని చెప్పారు. 400 సీట్లు గెలిస్తే దేశ రాజ్యాంగాన్ని మారుస్తాం ,మనువాద రాజ్యాంగాన్నీ అమలు పరుస్తామని బహిరంగంగా చేస్తున్న ప్రకటనలపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తామని అన్నారు. రాజ్యాంగ వ్యతిరేక శక్తుల ఆట కట్టిద్దాం అత్యుత్తమ రాజ్యాంగ విలువలను కాపాడుకుందాం అంటూ ఆయన పిలుపునిస్తూ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం వారి పక్షాన తాము ప్రచారం చేస్తామని తెలిపారు. కార్యక్రమం లో కన్వీనర్ నల్లోల కనక రాజు, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాల పల్లి రవి , వర్కింగ్ ప్రెసిడెంట్ గుడి మల్లె వినోద్ కుమార్, బరిగేల వెంకట స్వామి ,టి. బాల కృఎష్ణ , పాలడుగు శ్రీనివాస్ తదితరుల పాల్గొన్నారు.

## ముదిరాజ్ లను బీసీఎలో చేర్చొద్దు

### తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం



సోమాజిగూడ/మేజర్ న్యూస్:ముదిరాజ్ ల పై ప్రేమ ఉంటే వారికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి కులాభివృఎద్ధి కి కృఎషి చేయాలి కానీ వేరే కులాల రిజర్వేషన్ దెబ్బతినేలా నిర్ణయాలు తీసుకోవడం తగదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని బీసీ ఎ లోని 57 కులాల ప్రతినిధులు కోరారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడప శ్రీహరి మాట్లాడుతూ బీసీ (డి )లో ఉన్న ముదిరాజ్ లను బీసీ(ఎ) లో చేర్చ డానికి తన శాయశక్తులా కృఎషి చేస్తానని ముఖ్యమంత్రి అనడం తమకు అన్యాయం చేయడమే నని అని వారు వాపోయారు. ఎలక్షన్ కోడ్ ఉన్నా కూడా ముఖ్యమంత్రి ఇలా మాట్లాడటం అన్యాయం అని, బీసీ ఎ లో ఉన్న 57 కులాల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మాట వెనక్కి తీసుకోవాలని లేదంటే రానున్న ఎన్నికల్లో 57 కులాల వారు కాంగ్రెస్ కు బుద్ధి చెవుతామన్నారు. ఆ ఆలోచన విరమించక పోతే త్వరలో 57 కులాల నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు సదానంద్, బాగయ్య, నరహరి, నర్సింహులు, శివరత్నం స్వర్ణ లత తదితరులు పాల్గొన్నారు.

### వార్షిక బ్రహ్మోత్సవాల వేడుకలకు మేయర్ దంపతులకు ఆహ్వానం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : 26వ డివిజన్ కార్పొరేటర్ రాఘవేంద్రరావు ఆదివారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస కాలనీలో శ్రీ శ్రీనివాస అభయాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ భూ నీలా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వార్ల ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల వేడుకలకు ముఖ్య అతిధులుగా హాజరు కాగలరని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గంగెయ్యల శ్రీనివాస్ యాదవ్, కో ఆప్షన్ సభ్యురాలు వాణీ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్విన్ కాలనీ డివిజన్ ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతా : కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని శంశిగుడా లోని ఆదర్శ్ నగర్ కాలనీ వాసులు సమావేశమై కాలనీ సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఆదర్శ్ నగర్ కాలనీలో డ్రైనేజీ లైన్స్ త్రాగు నీరు సమస్యలను కార్పొరేటర్ గారి దృఎష్టికి తీసుకువచ్చారు. కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో నివాసాలు పెరిగి డ్రైనేజీ లైన్ చిన్నగా ఉండడంతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారని అతిత్వరలో డ్రైనేజీ లైన్ సెక్షన్ చేయించి పనులు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. అలాగే త్రాగునీటి సమస్యను కూడా పరిష్కరిస్తామని అన్నారు. అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు మనందరం కృఎషి చేయాలని కాలనీ వారిని కోరారు. కాలనీ వాసులందరు కాంగ్రెస్ పార్టీకు మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో



యువనేత దొడ్ల రామకృఎష్ణ గౌడ్, అనిల్ రెడ్డి, భాస్కర్, యాదగిరి, మోజెస్, పి.శ్రీను, సుందర్, ఉప్పలయ్య, బసప్ప మరియు ఆదర్శ్ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## డివిజన్‌లో క్షేత్రస్థాయిలో పాదయాత్ర చేసి సమస్యలు పరిష్కరిస్తా : కార్పోరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ శంశిగుడా పరిధిలోని ఆదర్శ్ నగర్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సమస్యగా ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృఎష్టికి తీసుకొచ్చారు. స్పందించిన వెంటనే కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ ఆదర్శ్ నగర్ కాలనీలో పాదయాత్ర చేసి డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. ఈ విషయమై కార్పొరేటర్ సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి, కాలనీలో ఎన్ని మీటర్ల డ్రైనేజీ లైన్ కావాలో ఎస్టిమేషన్ వేసి శాంక్షన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృఎష్ణ గౌడ్, అనిల్ రెడ్డి, భాస్కర్, యాదగిరి, మోజెస్, పి.శ్రీను, సుందర్, ఉప్పలయ్య, బసప్ప మరియు ఆదర్శ్ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ టిఆర్ఎస్ పాలననే కోరుకుంటున్నారు

### కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ప్రజలందరూ టిఆర్ఎస్ పాలననే కోరుకుంటున్నారని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పేర్కొన్నారు. ఫతే నగర్ డివిజన్ పరిధిలోని మాధవి నగర్ లో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ బలపరిచిన మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్పొరేటర్ సతీష్ గౌడ్ ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బిక్షపతి, జనరల్ సెక్రెటరీ సుదర్శన్ రెడ్డి, రాజ్ కుమార్, జహీర్ భాయ్, కన్నయ్య, అశోక్ , ఉమావతి గౌడ్, రహిమ , కుమార్, బాలమణి పాల్గొన్నారు.



గౌరీ సంఘం ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి నగర్ వెస్ట్ లోని శ్రీశ్రీశ్రీ ఎర్ర పోచమ్మ ఆలయం నుండి చిత్తారమ్మ ఆలయం వరకు నిర్వహిస్తున్న నూకాంబిక అమ్మవారి బోనాల ఉత్సవానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృఎష్ణ గౌడ్, అనిల్ రెడ్డి, శివరాజ్ గౌడ్, జి.ప్రభాకర్, భాస్కర్, యాదగిరి, మోజెస్,శ్రీధర్, సంతోష్ బిరాదర్, ఉమేష్, కె.కిషోర్, శ్రీనివాసరావు, గణేష్, ప్రసాద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 'గురు బ్రహ్మాగురు విష్ణు'...నృత్యగురువు ఆర్.ప్రసన్నారాణి!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః ప్రముఖ కూచిపూడి నృత్యగురువు డాక్టర్ ఆర్.ప్రసన్నారాణి(కూచిపూడి హెచ్ఓడీ,శ్రీత్యాగరాయగమ్యూజిక్,డ్యాన్స్ కాలేజీ రాంకోఠి) పుట్టినరోజు వేడుకలు శిల్పారామంలో ఘనంగా జరిగాయి. గురువు పూర్వ,వర్ధమాన విద్యార్థులు పాల్గొన్నారు.అష్టల క్ష్మీస్తోత్రం-నృత్యప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నందిని( విష్ణుమూర్తి),ఖుషీ(లక్ష్మీదేవి), డా.ఝాన్సీరామ్,డా.కృష్ణకుమారి,డా.ప్రవీణ, డా,మనస్విత, చైల్డ్ సైకాలజిస్టు టీవీశిరీష,లాయర్ సులోచన, శ్రీజ-అష్టలక్ష్మి లుగా ఈ నృత్యప్రదర్శన మనోహరంగా సాగింది.నృత్యగురువు ఆర్.ప్రసన్నా రాణి -ధనలక్ష్మి అవతార ప్రదర్శనలో ప్రత్యేక ఆక ర్షణగా నిలిచారు.

## యాకుత్‌పురా నియోజకవర్గంలో పాదయాత్ర చేసిన కాంగ్రెస్ హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మహ్మద్ వలీఉల్లా సమీర్..



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి మహ్మద్ వలీఉల్లా సమీర్ ఆదివారం యాకుత్‌పురా నియోజకవర్గంలోని బడా బజార్‌లో పార్టీ నేతలు,కార్యకర్తలతోకల్సి ఏన్నికల పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులనుకల్సి పాత బస్తీ అన్నింటా అభివృద్ధి చెందాలన్న నిరుద్యోగ సమస్య,విద్యా,వైద్య ఆరోగ్యం,ఉపాధి, విద్యుత్,డ్రైనేజీ,రోడ్లు తదితర సమస్యలు తీరాలంటే హస్తం గుర్తుకే ఓటువేసి తనను గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ పాదయాత్రలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను కలిసి శుభకాంక్షలు తెలిపిన బి.ఆర్.ఎస్.నేత కొమ్ముల నరేందర్.....




సిటీ బ్యూరో,వేజర్ న్యూస్ః బి.ఆర్.ఎస్. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ భవన్‌లో జరిగిన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి,బి. ఆర్.ఎస్.వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.ఆర్.ను మర్యాద పూర్వకంగా బి.ఆర్.ఎస్.రాష్ట్ర నే, బాబూ జగ్జీవన్ రామ్ ఏడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కొమ్ముల నరేందర్‌కల్సి పార్టీ ఆవిర్భావ శుభకాంక్షలు తెలిపారు. త్వరలో జరిగే పార్లమెంట్ ఏన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బి.ఆర్.ఎస్.పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించడం తథ్యమని ఆయన జోస్యం పలికారు.


# పరిగి సమస్యల పరిష్కారం కొండాకే సాధ్యం : కొండా సంగీతారెడ్డి





హైదరాబాద్, మేజర్ న్యూస్ : పరిగి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే సత్తా చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మాత్రమే ఉందన్నారు ఆయన సతీమణి కొండా సంగీతారెడ్డి. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఆదివారం పరిగి నియోజకవర్గంలోని ఇబ్రహీంపూర్, గడి సింగాపూర్ గ్రామాలతో పాటూ పరిగి టౌన్ లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సంగీతారెడ్డి మాట్లాడుతూ పరిగి నియోజకవర్గంలో ప్రజలు సరైన రోడ్లు, సౌకర్యాలు లేకుండా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా గ్రామాల్లో అర్హులకు పెన్షన్లు, పక్కా గృహాలు అందాల్సి ఉందని ఆమె చెప్పారు. వారందరి సమస్యలను కొండా విశ్వేశ్వర్ రెడ్డి పార్లమెంట్ సభ్యుడిగా పరిష్కరిస్తారని ఆమె హామీ ఇచ్చారు. బీజేపీలోకి భారీగా చేరికలుసార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంగా భారతీయ జనతా పార్టీలోకి భారీగా చేరికలు నమోదవుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బీజేపీలో చేరుతున్నారు. ఆదివారం పరిగి నియోజకవర్గంలో కొండా సంగీతారెడ్డి పర్యటిస్తున్న తరుణంలో వందలాదిమంది యువకులు, మహిళలు తరలివచ్చి భారతీయ జనతా పార్టీలో చేశారు. వారికి ఆమె కాషాయ కండువాలు కప్పి బీజేపీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండా సంగీతారెడ్డి మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా నరేంద్రమోదీకి అనుకూల పరిస్థితులు కనిపిస్తున్నాయని అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడిగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలువు ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


## ఆహ్లాదం, వినోదం, విజ్ఞానం కలగలిసిందే ఆక్వా టన్నెల్ ఎగ్జిబిషన్ : నిర్వాహకుడు రాజశేఖర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కొత్త అందాలతో వినోదం, వినోదంతో పాటు విజ్ఞానం, విజ్ఞానంతో పాటు ఆహ్లాదం కలగలిసిందే కూకట్ పల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆక్వా టన్నెల్ ఎగ్జిబిషన్ 2024 అని నిర్వాహకుడు రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్త కొత్త వైరైటీలతో కూకట్ పల్లి మెట్రో సమీపంలోని హెచ్ఎండిఎ ట్రక్ పార్కింగ్ మైదానంలో గత మంగళవారం నుండి మొదలైన ఆక్వా టన్నెల్ ఎగ్జిబిషన్ 2024. పిల్లలను, పెద్దలను ఎంతో ఆకటు ్టకుంటుందని తెలిపారు

నగరంలో మొట్టమొదటిసారిగా ఎగ్జిబిషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అండర్ వాటర్ టన్నెల్ 'స్కూబా డైవింగ్' ఈ ఎగ్జిబిషన్ ప్రత్యేకత అని తెలిపారు. మొట్టమొదటి సారిగా హైదరాబాద్ నగర వాసులకు, వేసవి సెలవుల్లో చిన్నారులకు 60 రోజుల పాటు ఈ అండర్ వాటర్ టన్నెల్ ఎక్స్ పో 'స్కూబా డైవింగ్' అలరించనుందనీ అన్నారు. ఇందులో 600 రకాలకు పైగా చేపలు, స్టార్ ఫిష్, గోల్డ్ ఫిష్, ఎలక్ట్రిక్ ఈల్, అమెజాన్ నదిలో మాత్రమే లభించే అలిగేటర్ ఫిష్ వంటి ఎన్నో రకాల చేపలు, ఇతర సముద్ర జీవాలు సందర్శకులకు ఒక మధురానభూతి ఇవ్వనుందనీ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. అంతేకాకుండా చిన్నా, పెద్ద తేడా లేకుండా అందరూ అనందించేలా 'స్కూబా డైవింగ్', షాపింగ్, అమ్యూజ్మెంట్ పార్కు, ఫుడ్ కోర్టు, దేశంలోని అన్ని రాష్ట్రాల హ్యాండిక్రాఫ్ట్, చేనేతలతో ప్రత్యేక వస్తువులు ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ లోని ప్రత్యేకం 'స్కూబా డ్రైవ్' చేయాలనుకునేవారు ఉదయం 8గంటల నుంచి 11గంటల వరకు వచ్చి నిర్వాహకులను సంప్రదించాలని రాజశేఖర్ రెడ్డి తెలిపారు.





## నోటి క్యాన్సర్ చికిత్స కాన్ఫరెన్స్ నిర్వహించిన బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్స్టిట్యూట్ లోని హెడ్ నెక్ విభాగం నోటి క్యాన్సర్ పై ఓరల్ క్యాన్సర్ సిఎంఇ 2024 – అడ్వాన్సింగ్ నాలెడ్జ్ అండ్ ప్రాక్టీస్ పేరుతో ఒక రోజు కాన్ఫరెన్స్ నిర్వహించారు. హాస్పిటల్ ఆడిటోరియంలో జరిగిన ఒక రోజు కాన్ఫరెన్స్ లో హెడ్ నెక్ ఆంకాలజీ కి చెందిన పలువురు వైద్య నిపుణులు, రెండు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన వైద్యులు, వైద్య విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నోటి క్యాన్సర్ కు సంబంధించిన పలు కీలకాంశాలు, చికిత్సలో అందుబాటులోనికి వచ్చిన ఆధునిక వైద్య సదుపాయాలు, చికిత్సా విధానాలు వంటి వాటిపై చర్య జరపడంతో పాటూ నానాటికీ పెరుగుతున్న నోటి క్యాన్సర్ ను అరికట్టడానికి తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలపై కూడా చర్చించడం జరిగింది.డా. టి యస్ రావు, మెడికల్ డైరెక్టర్, డా. యల్ యం చంద్ర శేఖర రావు, హెడ్ నెక్ ఆంకాలజీ విభాగం, డా. హేమంత్ నెమాడె, కన్సల్టెంట్, హెడ్ నెక్ ఆంకాలజీ విభాగం నేతృత్వంలో జరిగిన ఒక రోజు కాన్ఫరెన్స్ రెండు తెలుగు రాష్ట్రాలలో నానాటీ కీ ఎక్కువ అవుతున్న నోటి క్యాన్సర్ పై పోరు సల్పడంలో ముందడుగు వేయడంలో కీలక పాత్ర పోషించనుంది. డా. పట్టతెయిల్ అరుణ్, డైరెక్టర్, టాటా మెడికల్ సెంటర్, కలకత్తా మరియు డా. విశాల్ రావు, హెచ్ సి జి క్యాన్సర్ సెంటర్, బెంగళూరు తో పాటూ పలువురు ప్రఖ్యాత నోటి క్యాన్సర్ నిపుణులు, క్యాన్సర్ వైద్య నిపుణులు పలు అంశాలపై ప్రసంగించారు.

## గడప గడపకు బిజెపి ఎన్నికల ప్రచారం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలువు కోసం చంపాపేట్ డివిజన్ కర్మన్ ఘాట్ ఓల్డ్ విలేజ్, శుభోదయ కాలనీలో ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి ఈటల రాజేందర్ గారిని గెలిపించాలని అభ్యర్థించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మరోమారు నరేంద్ర మోదీ ని ప్రధానిగా చూడాలని, బీజేపీ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని , ప్రజలు బీజేపీ పట్ల సానుకూలంగా ఉన్నారని మల్కాజిగిరి పార్లమెంట్ స్థానాన్ని భారీ మెజారిటీ తో గెలుస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, పాలెం శ్రీకాంత్ గౌడ్, పాముల మల్లేష్, కోయిలకొండ దేవరాజ్, కోయిలకొండ సందీప్, శ్రీధర్ గౌడ్, వనం గిరి, శ్రీధర్ గౌడ్, శ్యాం ప్రసాద్, వెంకటేష్ గౌడ్, రాజేందర్ గౌడ్, మహేష్ గౌడ్, సిల్వర్ మల్లేష్, కోయిలకొండ సాయి, కోయిలకొండ శివ, స్వామి గౌడ్, సిల్వర్ శివ, బసంత్, నితిన్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ప్రచారం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కెపిహెచ్బి డివిజన్లోని 4వ మరియు 7వ ఫేస్ లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.... మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అఖండ మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తంచేశారు. బిఆర్ఎస్ పార్టీ పట్ల మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పట్ల ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని అందుకునే ఇక్కడ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిచారని అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కేపిహెచ్బి డివిజన్ రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించే బాధ్యత తమదని ఈ సందర్భంగా అన్నారు.. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, రాజేష్, పాతూరి గోపి, సాయి శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, కట్టా నరసింగ రావు, రామయ్య, గణేష్ నాయక్, చావా రవి, రాకేష్ రెడ్డి, త్రినాథ్, సాంబశివరావు, చిక్కం వంశీ, ప్రతాప్, హరిబాబు, గిరి యాదవ్, రాజు, ప్రేమానంద్ గౌడ్, ప్రభాకర్, జనార్దన్ రాజు, రాజా వెంకటరావు, శ్రీరామ్మూర్తి, ఉన్నం శ్రీను, ఆనంద్, ఏసుబాబు, రాములు, అర్జున్ రావు, శ్రీను, పి శ్రీను, ప్రసాద్, భవాని, లత, మల్లికాంబ, విజయ, హేమ, కృష్ణకుమారి, పద్మా రెడ్డి, పద్మావతి, సుబ్బలక్ష్మి, కుమారి, సుకన్య, సంగీత, బేగం, స్వరూప, జాన్ బీ, నగీన, సైరాబాను, వెంకటలక్ష్మి, కాంతమ్మ, లక్ష్మి, నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## గడ్డిఅన్నారం డివిజన్లో ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన మధు యాష్కి గౌడ్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ ;పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ యాదవ్, గడ్డి అన్నారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో సరస్వతి నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన డివిజన్ ఎన్నికల కార్యాలయాన్ని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ ఆదివారం ఉదయం ప్రారంభించారు. పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలువు కోసం ప్రతి కార్యకర్త కష్టపడాలని, ప్రతి ఓటర్ ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి ఓటును అభ్యర్థించాలని సూచించారు. కార్యక్రమానికి కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఎస్వీ కృష్ణ ప్రసాద్ , లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ , ఆర్ అండ్ డి కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి , టీపీసీసీ ప్రతినిధి గజ్జి భాస్కర్ యాదవ్, వజీర్ ప్రకాష్ గౌడ్ , తులసి శ్రీనివాస్ , సునీల్ బాబు , మహిళా అధ్యక్షులు శశికళ , మాజీ కౌన్సిలర్ ప్రేమ్ నాథ్ గౌడ్ , మేల్లం శ్రీనివాస్ , బజాల శ్రీనివాస్ , మహేష్, గోవర్ధన్, సేవాదళ్ నాయకులు మరియు ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం.. మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలువుకై ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆదేశానుసారం డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి , గొట్టిముక్కుల పెద్ద భాస్కర్ రావు స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి వెంకటేశ్వర్ నగర్ కాలనీ 35 బ్లాక్ లో గడపగడపకు వెళ్లి కరపత్రం అందజేసి కారు గుర్తుపై ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గారిని అఖండ మెజార్టీతో గెలిపించాలని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమం

## కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్: కాంగ్రెస్ తోనే ప్రజా సంక్షేమం అభివృాఎద్ధి సాధ్యమని మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి అన్నారు.పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కూకట్ పల్లిలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం హోరెత్తింది. మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ బండి రమేష్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పాదయాత్రలు ఇంటింటి ప్రచారం కరపత్రాలు పంపిణీ వాహన ర్యాలీలతో ఆదివారం కూకట్ పల్లి నియోజకవర్గ మొత్తం కలిసి తిరిగారు. పార్టీలో చేరికలతో పాటు ఎన్నికల కార్యాలయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ లక్ష ఓట్ల మెజార్టీతో తాను గెలవనున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ బిజెపి తోడుదొంగలని విమర్శించారు. ఆ రెండు పార్టీలు వ్యవహరిస్తున్న తీరుపై ఆమె మండిపడ్డారు. తనను గెలిపిస్తే 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు.రెయిన్బో విస్టాలో ఓటర్ల తో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేశారు.వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ ఒకే పార్టీ ఉండడం ద్వారా అభివృాఎద్ధికి అధిక నిరుద్యోగులు కేటాయింప చేసుకోవచ్చన్నారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం అన్ని స్థానిక సమస్యలను పరిష్కరిస్తామన్నారు. మియాపూర్ లోని కల్వరి టెంపుల్ లో మూసాపేట్ లోని మరో చర్చిని సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి సత్యం శ్రీరంగ ,నాగిరెడ్డి, తూము వేణు, గొట్టిముక్కుల దేశాల్, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, భీమ్ రావు, సతీష్ రెడ్డి , వుష్ప రెడ్డి , ప్రవీణ్ , కృాఎష్ణ రాజ్ వుత్ , ర్రేష్మ, కృాఎష్ణవేణి, గోవింద్, లక్ష్మణ్ పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు ,మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

# హస్తం గూటికి నాగార్జున రెడ్డి

### -జగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ సీనియర్ నేత

### -ఎన్నికల వేళ నియోజకవర్గంలో కారు పార్టీకి పెద్ద షాక్



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావునగర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఆయన ఆదివారం గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గతంలో చాలాకా లం కాంగ్రెస్‌లో చురుకైన పాత్ర పోషించి కొంత కాలం కిత్రం బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాగార్జునరెడ్డి, అనతి కాలంలోనే ఆ పార్టీలో ఏర్పడిన కొన్ని అనివార్య కారణాల వలన తిరిగి పెద్ద ఎత్తున తన మిత్రులు, అనుచరులతో కలిసి సొంతగూటికి చేరుకున్నారు. దేవిరెడ్డి నాగార్జునరెడ్డి కాంగ్రెస్‌లో చేరడంతో బీఆర్ఎస్ పార్టీకి జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో మరో పెద్ద దెబ్బ తగిలిందనే చెప్పాలి. అదికూడా ఎన్నికల వేళ ఒక కీలక నేత ఈ విధంగా పార్టీని వీడి వెళ్లడం బీఆర్ఎస్ పార్టీ నేతలను విస్మయానికి గురిచేసింది. అంతేగాక నియోజకవ ర్గంలో మంచి పేరుతోపాటు, యువతలో మంచి పట్టున్న నాగార్జునరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పార్టీకి నియోజకవర్గంలో బలం రెట్టింపయిందనే చెప్పాలి. ఏదేమైనప్పటికీ కీలక నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడి ఇతర పార్టీల్లోకి వెళుతుండడం పట్ల నియోజకవర్గ బీఆర్ఎస్‌లో అంతర్మథనం మొదలై నట్లు కనిపిస్తోంది. ఈ తరుణంలో ముున్ముందు నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి ఏంటనేది వేచి చూడాల్సిందే.

**కాంగ్రెస్‌లో చేరింది వీరే....** దేవిరెడ్డి నాగార్జునరెడ్డితోపాటు ఆదివారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న వారిలో వెంగళరావునగర్‌కు చెందిన చిలకల వెంకటేశ్వరరావు, కేతినేని రామారావు, జి.శ్రీనివాస్, ఏ.శ్రీనివాస్, అజయ్‌కుమార్, అశోక్, శ్రీనివాస్‌గౌడ్, కే.నటరాజ్, జి.రవికుమార్, శౌరి ప్రసాద్, సీహెచ్ హన్మంతరావు, భరత్, బిక్షపతి, శివ, నాయుడు, మస్తాన్ వలి, మహ్మద్ గౌస్, సోమ, వినయ్‌గౌడ్, నర్సిరెడ్డి, వైద్యనాథ్, రామాయణం రేఖ, మధు తదితరులతోపాటు 500 మంది కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నవీన్ యాదవ్, రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, పార్టీ నేత ఉపేందర్‌రెడ్డి తదితరులున్నారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ పురోగతికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు.

## కిషన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం : బిజెపి నేత చింతల రామచంద్ర రెడ్డి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :సికింద్రాబాద్ ఎంపీగా మరొకసారి కిషన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖైరతాబాద్ మాజీ శాసనసభ్యులు చింతల రామచందర్రెడ్డి ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ నియోజకవర్గంలోని హిమయత్ నగర్ డివిజన్ లో ఉన్న 18 వ బూత్ లో ఓటర్ స్లిప్ లను కార్యకర్తలు నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి పంచారు. అనంతరం మాట్లాడుతూ కిషన్ రెడ్డి ఎంపీగా గెలిచినందుకే సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో అభివృాఎద్ధి శరవేగంగా కొనసాగుతుందని ఆయన అన్నారు. దేశంలో మోడీ పాలన రావాలంటే కిషన్ రెడ్డి ఎంపీగా తప్పకుండా గెలవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు పందిర్ల ప్రసాద్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్, అర్జున్ సింగ్, కేశబోయిన కవిత, తుల్జారామ్ తదితరులు పాల్గొన్నారు.



## పనిచేసే నాయకుడిని గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం

### డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కేసీఆర్ పదేండ్ల పాలనలో జరిగిన అభివృాఎద్ధి.. రేవంత్‌రెడ్డి వంద రోజుల అబద్ధపు పాలన.. కండ్ల ముందే ఉన్నదని, ప్రజల కోసం పనిచేసే నాయకుడు బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపిస్తేనే అభివృాఎద్ధి సాధ్యమని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకై ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించారు. ఆదివారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ 28, 7వ డివిజన్ లో హనుమాన్ టెంపుల్, ఓల్డ్ విలేజ్, రెడ్డీస్ ఎవెన్యూ, శ్రీనివాస్ నగర్ పార్క్,191 ఎన్టీఆర్ నగర్ ఇంటింటి ప్రచారంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు పైడి మాధవి , జ్యోతి నర్సింహా రెడ్డి ,సుజాత, బాలాజీ నాయక్, రాఘవేంద్ర రావు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్క్ వాకర్స్, ఇంటింటి ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవికాంత్, చంద్రగిరి సతీష్, సంద్ర వెంకటేష్, ఎన్ఎంసి మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, నాయకులు సాంబాశివా రెడ్డి, గోపాల్ కృాఎష్ణ ముదిరాజ్, దివాకర్ రెడ్డి, గౌస్, డివిజన్ అధ్యక్షులు మంజునాథ్, ఆవుల ఎల్లయ్య, ప్రవీణ్, మురళి యాదవ్, బిక్షపతి, మేకల మధుసూదన్, మురళి యాదవ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృాఎష్ణ మంజరి, సంధ్య రాణి, మహిళా నాయకులు కల్పనా, రోజా, రాణి, అభిమానులు, యువకులు మెహబూబ్, ప్రవీణ్, ఉమా శంకర్, సన్నీ మార్నింగ్ వాకర్, అసోసియేషన్ సభ్యులు, స్థానికులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్వాన్ టీకే నారాయణ్ శత జయంతి వేడుకలు

### అలరించిన భరతనాట్య నృత్య ప్రదర్శనలు





మాదాపూర్, మేజర్ న్యూస్ : త్యాగరాజ మ్యూజిక్ అండ్ డాన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ కీర్తి శేషులు విద్వాన్ టీకే నారాయణ్ శత జయంతి, భరతనాట్య నృాఎత్యాలయం నారాయణీ నాట్యాలయ 12వ వార్షిక వేడుకలను పురస్కరించు కుని మాదా పూర్లోని శిల్పారామంలో నిర్వహించిన సాంస్కృాఎతిక ప్రదర్శనలు ఆకట్టుకు న్నాయి. నాట్య గురువులు సంతోష్ కుమార్ తమాంగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు భరతనాట్య నృాఎత్యకారులు తమ నృాత్య ప్రదర్శ నలతో ప్రత్యేకంగా అలరించారు. నాట్య గురువులు డాక్టర్ విజయ్ పథ లోత్, అన్నారావులు హాజరై టీకే నారాయణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివా ళులు అర్పించారు. అనంతరం నృాఎత్య ప్రదర్శనలిచ్చిన కళాకారులను ప్రత్యేకంగా అభినందించారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు

సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# హామీలు అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ పార్టీ : కార్పొరేటర్ శ్రీనివాసరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ రాం నగర్ కాలనీ లో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్

గెలువు కొరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఆ పార్టీ విఫలమైందని మండిపడ్డారు.చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని రానున్న పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాలనీలో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో పూర్తి స్థాయి మద్దతు కాసాని జ్ఞానేశ్వర్ కి వుండాలని అని అన్నారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉండి అఖండ మెజారిటీతో గెలిపించుకోని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇద్దాం అని ముక్త కంఠంతో పిలువునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, ,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంత్ నిరంకారి మిషన్ నిర్వహించిన రక్తదాన శిబిరంకు విశేష స్పందన



హైదరాబాద్, మేజర్ న్యూస్: సంత్ నిరంకారి మిషన్ మూడవ సద్గురువు బాబా గురుబచన్ సింగ్ 1962 నుండి 1980 వరకు విశ్వవ్యాప్తంగా మానవాళికి సత్యమైన పరమాత్మని తెలియ చేసే బ్రహ్మజ్ఞానాన్ని నిర్విరామంగా ప్రచారం చేసారు. 1980 ఏప్రిల్ 24 వ తేదీన బాబా గురుబచన్ సింగ్ బలిదానం అయ్యారు. ఈ కారణంగా సంత్ నిరంకారి మిషన్ నాల్గవ సద్గురువైన బాబా హరదేవ్ సింగ్ 1986 వ సంవత్సరం నుండి రక్తం నాలాల్లో కాదు నరాల్లో ప్రవహించాలి అనే సత్సంకల్పంతో రక్తదాన శిబిరాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంత్ నిరంకారి మిషన్ బ్రాంచెస్ లో ప్రారంభించారు. అప్పటి నుండి 38 సంవత్సరాలుగా ఈ మిషన్ ప్రపంచ వ్యాప్తంగా 7,500 రక్తదాన శిబిరాలను నిర్విరామంగా ఏర్పాటు చేసి ఇప్పటివరకు 12 లక్షల యూనిట్ల రక్త దానం చేయడం జరిగింది. దీనిలో భాగంగా ఈ సంవత్సరం కూడా సంత్ నిరంకారి సత్సంగ్ భవన్, లకడీకపూల్ లో రెడ్ క్రాస్ సొసైటీ వారితో కలిసి రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సంత్ నిరంకారి మిషన్ ఆంధ్ర, తెలంగాణ జోనల్ ఇంఛార్జ్ పరమ పూజ్య మోహినీ అహూజా ప్రారంభించారు. అనేకమంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేశారు.

### కంజెర్ల లక్ష్మీ నారాయణ యాదవ్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ ఉచిత వ్యాధి నిర్ధారణ శిబిరం



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ అమీర్ పేట వారు వారితో కలసి సంయుక్తంగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. కంజర్ల లక్ష్మీ నారాయణ యాదవ్ పార్క్, సనత్ నగర్ లో జరిగిన ఈ ఉచిత మెడికల్ క్యాంపులో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ కు చెందిన డా. సమీర, జనరల్ ఫిజిషియన్ నేతృత్వంలో షుమారు 150 మందికి పైగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు బిపి, రక్త పరీక్ష, షుగర్ పరీక్షలతో పాటూ ఇతర సాధారణ పరీక్షలను సిబ్బంది నిర్వహించారు. అనంతరం వారి పరీక్షా ఫలితాలను అనుసరించి వైద్యులు అవసరమైన వారికి వైద్య సలహా, సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారి నుద్దేశించి ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ కు చెందిన డా. సమీర, జనరల్ ఫిజిషియన్ వారు మాట్లాడుతూ నిరంతరం ఆరోగ్యాన్ని జాగ్రత్తగా గమనించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. వయస్సు పై బడే కొద్దీ కొన్ని రుగ్మతలు శరీరాన్ని ఇబ్బంది పెడుతూ ఉంటాయని వాటిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తే అవసరమైన వేళ స్వంత వైద్యం చేసుకోకుండా నిపుణులైన వైద్యులను సంప్రదించాలని సూచించారు. ధూమపానం, త్రాగుడు లాంటి వ్యవసనాలకు దూరంగా ఉండి నిరంతర వ్యాయామం, మంచి పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కంజర్ల లక్ష్మీనారాయణ యాదవ్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ గౌడ్ తో పాటూ పలువురు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ కు చెందిన డా. సమీర, జనరల్ ఫిజిషియన్ తో పాటూ నర్సింగ్ సిబ్బంది దుర్గ, సైదాబి, సునీత, సోనీలతో పాటూ ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ క్యాంపు కో ఆర్డినేటర్ పెంచల్ రెడ్డి పాల్గొన్నారు.

## బిజెపిలో చేరనున్న బిఆర్ఎస్ నేత రచ్చ చక్రధర్



నిజాంపేట, మేజర్ న్యూస్:నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధికార ప్రతినిధి రక్త చక్రధర్ భారతీయ జనతా పార్టీలో చేరనున్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్‌లో జరిగే బిజెపి ఎన్నికల బహిరంగ సభలో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో బిజెపిలో చేరనున్నారు. రచ్చ చక్రధర్ తెలంగాణ ఉద్యమకారునిగా భారత రాష్ట్ర సమితి కి ఎన్నో సేవలు అందించారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తనకు రావలసిన కార్పొరేటర్ పదవిని సైతం ఇతర నాయకునికి ఇచ్చినప్పటికీ ముందుండి గెలిపించారు.ఇటీవల భారత రాష్ట్ర సమితి అధికారం కోల్పోవడం ఆ పార్టీ భవిష్యత్తు ప్రశ్నార్థకం కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా పలువురు నేతలు ఇతర పార్టీలలో చేరుతున్నారు. అదే కోవలో రచ్చ చక్రధర్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజా ఆకర్షణ పరిపాలన కు ఆకర్షితులై బిజెపిలో చేరాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా ఏప్రిల్ 29 సాయంత్రం నాలుగు గంటలకు నిజాంపేట్ కార్పొరేషన్ హనుమాన్ దేవాలయం వద్ద జరిగే బహిరంగ సభలో భారతీయ జనతా పార్టీ లో చేరనున్నారు.

### ఎంపీ ఎన్నికల్లో పట్నం సునీతను గెలిపించి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మరింత బలపరుచుదాం : నర్సారెడ్డి భూపతి రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకువెళ్లాలని, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మరింత బలపరిచేందుకు ఈ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీ గెలిపించాలని టీపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 22వ డివిజన్ ప్రగతినగర్ వాసవి లేఅవుట్ బాలాజీ హోమ్స్ అపార్ట్మెంట్స్ లో మేడా శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాలనీ అపార్ట్మెంట్ వాసులతో ఏర్పాటు చేసిన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలన్నారు. ప్రగతి నగర్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని, స్థానిక సమస్యలు అన్నీ పరిష్కరించే దిశగా ముందుకు వెళతామని తెలియజేశారు. ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, గంగెయ్యల శ్రీనివాస్ యాదవ్, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, కోలన్ శ్రీనివాస్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆవుల జగదీష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, నాయకులు ప్రేమ్ కుమార్, బట్ట మురళి, గాలి శ్రీనివాస్, అపార్ట్మెంట్ వాసులు నాయకులు మేడా కల్యాణి, రమేష్ గుప్తా, సత్యనారాయణ రెడ్డి, నాగేశ్వరరావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరిలో బిజెపి విజయం ఖాయం

**ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలాజీనగర్ డివిజన్ కాలనీల్లో నిర్వహించిన ఘర్ ఘర్ పే బీజేపీ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాధవరం కాంతారావు తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రజా సేవ కోసం ముందుకొచ్చిన ఈటెల రాజేందర్ ను గెలిపించాలని కోరారు. ప్రపంచంలోనే దేశానికి గుర్తింపు తెచ్చిన గొప్ప నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని అన్నారు. ఆయన పాలనలో దేశ ప్రజలు అభ్యున్నతి ఆర్థిక స్థితిగతులు మెరుగుపడ్డాయి అన్నారు . స్థానికులను భారతీయ జనతా పార్టీని ఆదరించాలని, అవినీతి మచ్చలేని మనిషి ఈటల రాజేందర్ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కమలం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు వినోద్, వివిధ శక్తి కేంద్ర ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొండా కోసం కదిలి వచ్చిన రాజవర్ధన్ సింగ్ రాథోడ్..



హైదరాబాద్, మేజర్ న్యూస్ :భారతీయ జనతా పార్టీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోసం పార్టీ అతిరథ నాయకులు కదిలి వస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం చేస్తున్నారు. అందులో భాగంగా కేంద్ర మంత్రి, ఒలింపిక్ విజేత రాజవర్ధన్ సింగ్ రాథోడ్ ఆయన తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని మాధాపూర్ అయ్యప్ప సొసైటీ లో నిర్వహించిన రోడ్ షోలో కేంద్రమంత్రి పాల్గొన్నారు. అనంతరం కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన ఆయన చేవెళ్ల ప్రాంత అభివృద్ధిపై కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఎంతో ముందు చూపు ఉందన్నారు. 2014 నుంచి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీగా తనకు తెలుసని, ఆయన ప్రతినిత్యం చేవెళ్ల ప్రాంత అభివృద్ధి కోసమే శ్రమిస్తారని రాజ వర్ధన్ సింగ్ రాథోడ్ చెప్పారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి కుటుంబం రంగారెడ్డి జిల్లాకు ఎంతో సేవ చేసిందని వారి తండ్రి, తాత చూపిన మార్గంలోనే ఆయన కూడా ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. తన ప్రజల కోసం ప్రత్యేకంగా మేనిఫెస్టో రూపొందించుకున్న గొప్ప నాయకుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అని అన్నారు. గతంలో ఎంపీగా ఉన్నప్పుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి 95% అటెండెన్స్ తో సహచర ఎంపీలందరికీ మార్గదర్శకంగా వ్యవహరించారని రాజ వర్ధన్ సింగ్ రాథోడ్ వివరించారు. మరోసారి ఆయనను ఎంపీగా గెలిపించడం ద్వారా చేవెళ్ల ప్రాంతం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని ఆకాంక్షించారు. గత పదేళ్ల నరేంద్ర మోడీ పాలనలో దేశం ఎంతో ముందుకు పోయిందని ఆ అభివృద్ధిని, ఆ సంక్షేమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని పిలువునిచ్చారు. యూపీఏ హయాంలో దేశ రక్షణ పై కాంగ్రెస్ నాయకులు శ్రద్ధ చూపలేదని రాజ వర్ధన్ సింగ్ రాథోడ్ విమర్శించారు. గత పదేళ్లలో దేశ రక్షణకు అవసరమైన ప్రతి ఆయుధాన్ని పరికరాన్ని ఆత్మనిర్భర భారత్ లో భాగంగా మనమే తయారు చేసుకున్నామని ఆయన చెప్పారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోనే దేశ సంస్కృతి సాంప్రదాయాలతో పాటు గ్రామాల్లో అభివృద్ధి కనిపించిందని రాజవర్ధన్ సింగ్ రాథోడ్ తెలిపారు. 2047 నాటికి అగ్రగామిగా భారత్ – కొండా

దేశానికి స్వాతంత్రం సిద్ధించి 2047 నాటికి వందేళ్లు పూర్తవుతుందని అప్పటిలోగా ప్రపంచ దేశాల్లో మన దేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకే భారతీయ జనతా పార్టీ తన మేనిఫెస్టోను ప్రకటించిందని అన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. దేశంలో ఎయిర్ పోర్టుల నుండి మొదలుకొని రహదారులు రైతు వేదికలు చివరికి గ్రామాల్లో వైకుంఠధామాల వరకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేసిన ఘనత నరేంద్ర మోడీకి మాత్రమే దక్కుతుందన్నారు. బిజెపి రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముస్లిం రిజర్వేషన్లకు మాత్రమే వ్యతిరేకమన్నారు. ముస్లిం రిజర్వేషన్ వల్ల ఓబీసీలు ఎంతో నష్టపోతున్నారని ఇది సుప్రీంకోర్టు తీర్పులకు భారత రాజ్యాంగానికి వ్యతిరేకమని ఆయన గుర్తు చేశారు.

## మధు యాష్కి సమక్షంలో బిజెపి నుంచి కాంగ్రెస్‌లో చేరిన వింజమూరి శ్రావణ్‌రెడ్డి, మెట్టు సంతోష్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః టి పిసిసి క్యాంపెయిన్ కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మల్కాజ్‌గిరి ఎంపి అభ్యర్ధి పట్నం సునీత మహేందర్‌రెడ్డిల సమక్షంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిజెపికి చెందిన వింజమూరి శ్రావణ్‌రెడ్డి, మెట్టు సంతోష్‌రెడ్డిలు వారి మిత్ర బృందంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మధు యాష్కి గౌడ్, సునీత మహేందర్‌రెడ్డిలు పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మదు యాష్కి గౌడ్ మాట్లాడుతూ మతాల మధ్య విద్వేషం రెచ్చగొట్టి బిజెపి ఓట్లు దండుకోవాలన్న దిగజారుడు రాజకీయాలు చేస్తుందన్నారు. హిందువుగా ప్రతి ఒక్కరం గర్వపడతామని, అంతే స్థాయిలో ఇతరత మతాలను గౌరవిస్తామని, కానీ బిజెపి మాత్రం విద్వేషాలతో పబ్బం గడుపుకోవాలని చూస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ఐదు న్యాయ గ్యారెంటీలను మెనిఫెస్టోలో పెట్టడం జరిగిందన్నారు. రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలని అంటే రాష్ట్రం నుంచి కనీసం 15 పార్లమెంట్ కాంగ్రెస్ విజయం సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఎంపిగా ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్ అభ్యర్ధి పట్నం సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. సునీత మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తనను గెలిపిస్తే ఐదేళ్లు ప్రజలకు సేవ చేస్తానన్నారు. కష్టపడిన కార్యకర్తలకు ఇందిరమ్మ కమిటీలలో ప్రాతినిద్యం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి రోడ్‌షోకు వేలాదిగా తరలి వచ్చిన కాంగ్రెస్, కమ్యూనిష్టులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమల్కాజ్‌గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి పట్నం సునీత మహేందర్‌రెడ్డి విజయాన్ని కోరుతు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రోడ్ షో కార్యక్రమానికి కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలి వచ్చారు. రోడ్ షోను పురస్కరించుకొని పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆదివారం సాయంత్రం వనస్థలిపురం సుష్మ చౌరస్తా – రైతు బజార్ రోడ్డులో వాహనాల రాకపోకలను నిషేదించారు. ఈందర్భంగా వేలాదిగా తరలి వచ్చిన నాయకులు సందడి చేశారు.

# బీఆర్‌ఎస్ ఎంపీలను గెలిపించి పార్లమెంటుకు పంపుదాం

### మాజీ మేయర్ మేకల కావ్య, కార్పోరేటర్ మునిగాల సతీష్‌కుమార్, జిట్టా శ్రీవాణిరెడ్డి

### 11, 23వ డివిజన్‌లలో దూసుకపోతున్న కారు ప్రచారం

### మన సమస్యలపై ప్రశ్నించాలంటే మన ఎంపీలను గెలిపిద్దాం







జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః పార్లమెంటులో తెలంగాణ ప్రజల సమస్యలపై మాట్లాడేందుకు బీఆర్‌ఎస్ ఎంపీలను గెలిపించాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ మేకల కావ్య, కార్పోరేటర్ మునిగాల సతీష్‌కుమార్, జిట్టా శ్రీవాణిరెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓటు వేయాలని కోరుతూ ఆదివారం ఉదయం జవహర్‌నగర్ కార్పోరేషన్‌లోని 11, 23వ డివిజన్‌లలో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటి గోడలపై కారుగుర్తు స్టిక్కర్లను అతికించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె ఎక్కినాక విఫలమైందన్నారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ హయాంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని, దేశంలోనే తెలంగాణను నంబర్‌వన్ స్థానానికి తీసుకవచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. పేదలకోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి అందేలా చేసిన మహనాయకుడు కేసీఆర్ అని గుర్తుచేశారు. ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధి జవహర్‌నగర్‌లో కేటీఆర్ సహకారంతో మల్లారెడ్డి తీసుకవచ్చిన కోట్ల రుపాయల నిధులతో ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. ఇంటింటికి నల్లా, సీసీరోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ స్థంబాలు వంటి అనేక అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. బీఆర్‌ఎస్ పేదప్రజల మేలు కోసం ఆలోచించే పార్టీ అని, కేసీఆర్, కేటీఆర్,మల్లారెడ్డిలపై నమ్మకంతో కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈలోకసభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో కోఆప్షన్ సభ్యురాలు శోభారెడ్డి, నాయకులు జిట్టా శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, రమేష్‌చారి, హోటల్ సత్యనారయణ, శ్రీరాములు, నరేష్, దీలిప్, మమత, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## సత్కారం

కీర్తన (బెంగుళూరు) ప్రదర్శించిన కూచిపూడి నృత్యం విశేషంగా అలరించింది. నల్లకుంట శ్రీశృంగేరి శంకరమఠంలో శ్రీఆకాంక్షచారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకురాలు పాలపర్తి సంధ్యారాణి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## అత్తాన్ సుందర దేశికుల పుస్తకాల ఆవిష్కరణ నేడు..

అత్తాన్ సుందర దేశికుల రచించిన 'సుందరా రామం' పద్యగేయకావ్యం, శ్రీకృష్ణచరితామృతం,వరదానందలహరి–పుస్తకాల ఆవిష్కరణ సభ నేడు ఏప్రిల్ 29 సాయంత్రం 5గం.లకు రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నారు.మామిడి హరికృష్ణ,ప్రొ.డాక్టర్ మసనచెన్నప్ప, డా.రంగాచార్య,అంబటిపూడి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి,మంచుకొండ చిన బిక్షమయ్య,డా.ఇడికూడ సచ్చిదానందం అతిథులుగా హాజరవుతున్నారు.ఈమేరకు సాహితీమేఖల (చుండూరు) –ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.ఈమేరకు సాహితీమేఖల ప్రధానకార్యదర్శి పున్న అంజయ్య ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. **–ముషీరాబాద్ /రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

### గన్‌ఫౌండ్రి డివిజన్‌లో ఏన్నికల ప్రచారం నిర్వహించిన బి.ఆర్.ఎస్.హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః బి.ఆర్.ఎస్.హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఆదివారం గన్‌ఫౌండ్రి డివిజన్‌లోని ఇసామియాబజార్,కోమటి బస్తీ, నానామియా గల్లీ, టి.వి.కేఫ్ లైన్,కుత్బీగూడ,బడిచౌడి,మార్కెట్ యార్డులలో పాదయాత్రచేసి, ఇంటింటికివెళ్ళి ఓటర్లను కల్సి వచ్చే ఏన్నికల్లో కారు గుర్తుకే ఓటువేసి తనను గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. నేతలు శ్రీనివాస్ యాదవ్, దిలీప్ ఘనాతే,రాంచందర్‌రాజు,శీలం సరస్వతి, నర్మన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల పార్లమెంట్ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటాం : కుమార్ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్, 491, 496 బూత్ లలో చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలిపించాలని, మూడవసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీకి ఓటు ద్వారా మద్దతునివ్వాలని ఓటర్లను కోరుతూ బూత్ కమిటీ సభ్యులతో కలిసి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రి అవుతున్నారని అన్నారు. అలాగే చేవెళ్ల పార్లమెంటు బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి కూడా ఘన విజయం సాధించడం ఖాయమని అన్నారు. అందుకోసం యువత పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీకి మద్దతుగా నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రమేష్, నరసింహరాజు, అన్నపూర్ణ, వెంకటేష్, మహేష్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు



భారత రాజ్యాంగం మతసామరస్యాన్ని బోధిస్తుందని, ఎలాంటి విద్వేషాలు ఉండరాదని ,మతాలకతీతంగా భారత పౌరులందరికి రాజ్యాంగం సమాన హక్కులు ఇచ్చిందని సమాజసేవకుడు రాం ప్రతాప్‌రాయ్ శ్రీవాత్సవ్ అన్నారు .ప్రాజెక్టులుకట్టి రైతులకు నీటిని అందించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుంద న్నారు. మహారాష్ట్రలో బీఆర్‌ఎస్ విస్తర ణకు అవకాశాలు కేసీఆర్ వ్యూహమని, మహారాష్ట్ర నుండి వచ్చే బీఆర్‌ఎస్ అభిమానులకు కేసీఆర్ స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు.గత పదేళ్ళుగా విద్యుత్ కొరత లేని రాష్ట్రంగా తెలంగాణ ఉందని రానున్నది కేసీఆర్ రాజ్యమేనని రాంప్రతాప్‌రాయ్ శ్రీవాత్సవ్ అన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజయం ఖాయం

### అధ్యక్షులు భాషవోని కొండల్‌ముదిరాజ్ .



జవహర్ నగర్, మేజర్‌న్యూస్: మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజయం ఖాయమని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు భాషవోని కొండల్‌ముదిరాజ్ ధీమావ్యక్తం చేశారు. ఆదివారం జవహర్‌నగర్ కార్పోరేషన్‌లో పలు కాలనీల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆచరణకు సాధ్యం కాని ఆరు గ్యారంటీలంటూ హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిందన్నారు. కాంగ్రెస్ పనితీరుపై ప్రజలు విసుగెత్తిపోయారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. గత ఏప్రభుత్వాలు తీసుకరాని సంక్షేమ పథకాలను తెలంగాణలో ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత తొలి సీఎం కే సీఆర్‌దేనన్నారు. ప్రజలందరూ బీఆర్ఎస్ వైపే ఉన్నారని కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించి పార్లమెంట్‌కు పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో కోఆప్షన్ సభ్యురాలు శోభారెడ్డి, నాయకులు మొగిలిపాక పర్శరాములు, సాదిక్, నర్సింహు లు, డాక్టర్ రాజు, కొమురయ్య, మహిళలు , కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## రాజస్తాని ప్రవాసీ సమ్మేళన్ కార్యక్రమంలో పాల్గొన్న బి.జె.పి.హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి కె.మాధవి లత



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్: బి.జె.పి.హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి కె. మాధవి లత ఆదివారం అఫ్జల్‌గంజ్ సిద్దిఅంబర్‌బజార్‌లోని రాజధాని హోటల్‌లో రాజస్తాని ప్రవాసీ సమ్మేళన్ కార్యక్రమంలో కె. మాధవి లత పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సమ్మేళన్ నిర్వాహకులు ఆమెను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పరిశ్రమల,కామర్స్ అండ్ యూత్ వ్యవహారాల మంత్రి రాజ్‌వర్ధన్ సింగ్ రాథోర్‌కూడ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్,పార్టీ సీనియర్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## నగర పోలీస్ కమిషనరేట్‌లో వివిధ ఎన్నికల అధికారులతో ప్రత్యేక సమావేశం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికలు,అసెంబ్లీ ఉప ఎన్నికల్లో చేపట్టవల్సిన బందోబస్తు తదితర విధుల గురించి ఆదివారం బంజారాహిల్స్‌లోని ఐ.సి.సి.సి. నగర పోలీస్ కమీషనరేట్‌లో నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన కేంద్ర ఎన్నికల పరిశీలకులతోకల్సి వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎన్నికల పరిశీలకులు (జనరల్,పోలీస్,ఎక్స్‌పెండిచర్) హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్,సికింద్రాబాద్ జనరల్ అబ్జర్వర్ డా. సరోజ్ కుమార్, హైదరాబాద్ పార్లమెంట్ జనరల్ అబ్జర్వర్ పి. శ్రీవిద్య,పోలీస్ అబ్జర్వర్ శశాంక్ ఆనంద్,పేక్స్‌పెండిచర్ అబ్జర్వర్ అమిత్ శుక్లా,హైదరాబాద్ పి.సి. ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ ఎస్.సెంథిల్ కుమారన్,హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్,సికింద్రాబాద్ కంటోన్మేంట్ సి.ఈ.ఓ. మధుకర్ నాయక్,నగర పోలీస్ అదనపు కమీషనర్ విక్రం సింగ్ మాన్‌తోపాటు జోనల్ డి.సి.లు,సబ్ నోడల ఏ.సి.లు, తదితరులు పాల్గొని త్వరలో జరిగే లోక్‌సభ సాధారణ ఎన్నికలు,కంటోన్మేంట్ ఉప ఎన్నికల గురించి తీసుకోవల్సిన జాగ్రత్తలు,విధులు,ఏర్పాట్ల గురించి లోతుగా చర్చించారు.

## ఆశీర్వదించి గెలిపిస్తే పార్లమెంట్‌లో ప్రజా గొంతుకనై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్,(ఏప్రిల్ 28): పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి గడ్డమీద కాంగ్రెస్ విజయానికి ఎదురెలేదని, హస్తం సత్తాను ఎవరూ ఆపలేరని కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఆదివారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ ప్రముఖ్ టౌన్షిప్ లో స్థానిక 8వ వార్డు కౌన్సిలర్ మర్రి మాధవి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీ వాసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ కథ ముగిసిందని, అధికారం కోల్పోయిన మూడు నెలల్లోనే బీ ఆర్ ఎస్ భూస్థాపితం అయిపోయిందన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ చేసిన ఆరు గ్యారంటీల హామీలు సీఎం రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం తిరుగులేకుండా శరవేగంగా అమలు చేస్తోందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారంటీలతో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేద వారికి న్యాయం జరుగుతుందన్నారు. కేసీఆర్ చెప్పే మాయమాటను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ప్రజలు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కేసీఆర్ కూనీ చేశారన్నారు. కేసీఆర్ కుటుంబ పాలనలో రాష్ట్ర సంపాదనను పూర్తిగా దోచుకోవడంతోనే అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీని ఇంటికి పంపారన్నారు. రాష్ట్రంలో అభివృాఎద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని ప్రజలు నమ్మి పట్టం కట్టారన్నారు.కుల, మతాలను అడ్డం పెట్టుకొని కొన్ని రాజకీయ దుష్ట శక్తులు ఓట్లు అడగడానికి వస్తున్నాయని, అలాంటి దుష్ట శక్తులను నమ్మొద్దన్నారు.తమకు ఓటేసి ఆశీర్వదిస్తే అభివృాఎద్ధికి పాటుపడతామని అన్నారు. పార్లమెంట్ లో ప్రజా గొంతుకనై సమస్యల పరిష్కారానికి పూర్తి స్థాయిలో కృాఎషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ల అభివృాఎద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, కాకుమాను సునీల్, మేతరి అనురాధ దర్శన్, రేవల్లె హరిత యాదగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామ భీంరెడ్డి, పుల్లగుర్రం విజయానంద్ రెడ్డి, నారని శేఖర్ గౌడ్, దాసరి సుధాకర్ఎ రెడ్డి, ల్మటి జెయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బీసీ నాయకుడు జ్ఞానేశ్వర్‌ను గెలిపించి పార్లమెంట్‌కు పంపుదాం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 28): బీసీల ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి పార్లమెంట్‌కు పంపుదామని బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి ప్రచారం ఓటర్లను అభ్యర్థించారు.ఆదివారం మండల పరిధిలోని మాధాపూర్, కొలనుగూడ, జబ్బార్‌గూడ గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి , పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు గారడీగా మారాయని, కాంగ్రెస్, బీజేపీ పార్టీలో ప్రజా పరిపాలనలో విఫలమయ్యారని అన్నారు. కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణకు న్యాయం జరగుతుందని, పార్లమెంట్ ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లును కోరారు. ప్రచారంలో నాయకులు మోఘునాథ్‌రెడ్డి, సామయ్య, బర్కం వెంకటేష్, కొండల్‌రెడ్డి, జంగారెడ్డి,జైపాల్ , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డి విజయం ఖాయం

### - ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలి - రంజిత్ రెడ్డి కుమారుడు ఆర్యన్ రెడ్డి



శంకర్పల్లి మేజర్ న్యూస్( ఏప్రిల్ 29).... చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డిని గెలిపించాలని, ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఎంపీ రంజిత్ రెడ్డి కుమారుడు ఆర్యన్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజున మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గారంటీలను ప్రజలకు అందించాలని కృాఎషి చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో మరియు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు సంక్షేమ అభివృాఎద్ధి కార్యక్రమాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు ప్రకాష్ గుప్తా, చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, చంద్రమౌళి నాయకులు రవీందర్ రెడ్డి, పాండురంగారెడ్డి, మోహన్, మైముద్, రఘునందన్ రెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

